బాలానంద బొమ్మల

శ్రీరామేశ్వర మహిమల కథలు



బాలానంద

కాశీ రామేశ్వర మజిలీల కథలు

రచన :

నాగశ్రీ

నవరత్న బుక్ సెంటర్

ఏలూరు రోడ్ . . . . . విజయవాడ-2

ప్రైస్]   ప్రథమ ముద్రణ 1997   [వెల 25-00

విషయసూచిక

కాశీ రామేశ్వర మజిలీల కథలు

సదానంద యోగి

మన భారతదేశం మొదటినుండి ఉత్తర భారతమని, దక్షిణ భారతమని చెప్పబడుతూంది. రెండు దేశాలలోనూ పుణ్యనదులు, పుణ్యక్షేత్రములు నానా దేశాలకు మించి యున్నవి. ఉత్తర భారతదేశంలో కాశీవిశాలాక్షి సమేత విశ్వనాథ స్వామి వున్నాడు. దక్షిణ భారతదేశంలో శ్రీరామునిచే ప్రతిష్ఠ చేయబడిన రామలింగేశ్వరస్వామి వున్నాడు. కాశీ రామేశ్వరుల పేరులు వినని వాడుండడు.

పూర్వకాలంలో మునులు మహాభక్తులు, వారి వారి పరివారాలను వెంటబెట్టుకొని కాశీనుండి రామేశ్వరానికి - రామేశ్వరంనుండి కాశీకి ప్రయాణాలు చేసేవారు. వానిని కాశీ రామేశ్వర యాత్ర అంటారు. ఒకదాని కొకటి యెంతో దూరం. ఆ దారిలో యాత్రికులు మజిలీ చేసేవారు. వానిని గురించి మనమిప్పుడు "కాశీ రామేశ్వర మజిలీల కథ" లని చెప్పుకుంటున్నాం.

చాలాకాలం క్రితంగా కాశీనగరంలో సదానందయోగి యనే మహాయోగి వున్నాడు. ఆయన దేశమంతా తిరిగి యెక్కడెక్కడున్న దేవాలయ క్షేత్రాలు - వారి పుట్టుపూర్వోత్తరాల నన్నింటినీ ఆకళింపు చేసుకొనిన మహామనిషి. వానికి సంసార బంధాలుకాని, తాపత్రయాలు కాని ఏమీ లేవు. ఇంకొకరాయన ఏమి చెప్పి చేసినా కుడుచుకొని తొలగిపోతాడే కాని వారివంక సరిగా చూడనైనా చూడడు. ఎప్పుడు చూచినా వానిలో ఏదో ఆనందం, నిండుతనాతే కనిపిస్తాయి. కాని చీకు చింతలుండవు. అందుకే ఆయన నందరు సదానందయోగి అని అంటూంటారు.

సదానందయోగికి శిష్యులు చాలా మంది వున్నారు. వారందరిలోను చిదానంద యోగి మొదటివాడు. ఆ గురుశిష్యుల న్యాయం చెప్పుకోతగ్గది. ఒకానొక సమయంలో సదానందయోగి తన ప్రియశిష్యుని పిలిచి "నాయనా! చిదానందా! నాకు కాశీ రామేశ్వరం యాత్ర చేయు తలంపు కలిగింది. నీవు, నీ సహాధ్యాయులు నా వెంట బయలు దేరండి. మీరు నేను కాశీనుండి రామేశ్వరం వరకు దారిలోనున్న ప్రధాన నగరములు, క్షేత్రములు, నదులు, తీర్థములు, వనములు మొదలయిన వానిని చూస్తూ, వాని వాని పురాణ వైభవ మహాత్మ్యములను గూడా చేతనయినంత వరకు చెప్పగలరు" అన్నాడు

ఆ మాటలకు మహాభాగ్యముని నమస్కరించిన చిదానందుడు తోటి శిష్యులందరిని పిలిచి కూర్చుండబెట్టాడు అంతట గురువులవారు "నాయనలారా! మనము యాత్రసేయ బయలుదేరుటకు మీరీ కాశీ నగరాన్ని గురించి ముందు కొంతయినా తెలుసుకోవడం మంచిది ఈ వారణాసి యందలి ప్రతి క్షేత్రము - ప్రతి తీర్థము - ప్రతి వైభవములను గురించి పరిపూర్ణముగా చెప్పవలయునని బ్రహ్మ దేవునికయినా శక్యము కానిదై యుండగ నేనెంతవాడను? అటులని మానవుడు నిరుత్సాహ పడరాదు కనుక నేను పెద్దల వలన వినిన దానిని సమగ్రముగ చెప్పెదనని కథాగమనం ప్రారంభించారు.

కాశీనగర విశేషణము

"నాయనలారా! కాశీనగరానికి మరొక పేరు శివ రాజధాని. ఇది భగీరథీ నదికి పడమరగా నది ననుసరించి పత్రము గలిగి ద్వయకోసుల పర్యస్తమైనది మహా పట్టణము. దక్షిణంనుండి ఉత్తరంగా ప్రవహించుచున్న ఈ నదీతీరము ననుసరించి నగరము పొడవున అరువది నాలుగు తీర్థములున్నవి

పూర్వం దక్ష ప్రజాపతి అను పెద్ద కుమార్తె అయిన సతీదేవిని శివుని కిచ్చి వివాహం చేశాడు కాని ఒకానొక సమయంలో అల్లుడిమీద నాగ్రహించిన

దక్షుడు తనమాత్రైనకూడా పిలవకుండానే మహాయజ్ఞం చేయ ప్రారంభించాడు పిలువకపోయినా పుట్టినింటిమీద మమకారం చావ్వలేక వెళ్లి నొప్పించుకొని చూడవచ్చిన సతీదేవి పరాభవం పొందినందున యోగాగ్నిలో పడి చనిపోయింది శివుని భార్యమీద మోహం పోనందున ఆమె శరీరాన్ని తన భుజంమీదనే వేసుకొని దేశ దేశాలు తిరిగాడు అది చూసిన విష్ణుమూర్తి యోగమాయచే సతీదేవి మృత దేహాన్ని ముక్కలు ముక్కలుగా చేశాడు అప్పుడా దేవి ముఖం యీ కాశీపురంలో పడినందున దీనికి "గౌరీముఖ" మనే పేరు వచ్చింది ఇప్పుడిది ముఖ పీఠమయింది ఇచటి దేవతపేరు కాశీ విశాలాక్షి, కంచి కామాక్షి, మధుర మీనాక్షి ముగ్గురు ప్రఖ్యాతి గల దేవతలు

అములనే పేరిటదేవి వెలసిన ముల్తాన్‌నందు పెదవులు పడుటచే నది ఓష్ఠపీఠమయింది జ్వాలాముఖి దేవత వెలసిన కంగాడునందు నాలుక పడుటచే నది జిహ్వాపీఠమైంది నాయనా దేవత వెలసిన కంగాడున కన్ను పడినచోట నయన పీఠమైంది మీనాక్షి దేవతవలె వెలసిన మధురయందున్న కన్ను పడినచోట నయన పీఠమైంది విమలాదేవి వెలసిన జగన్నాధమునందు చనుము పడినచోట స్తనపీఠమైంది హింగుళాదేవి వెలసిన సగర నైఋతి భాగమందు పొట్ట పడినచోట నుదరపీఠమైంది. యోగదేవి వెలసిన ద్వారకయందు యోగపీఠమైంది సుందరీదేవి వెలసిన కలకత్తా ప్రాంతీయ సముద్రతీరమునగల ఆదినాధ క్షేత్రమందు భుజము పడినచోట స్కంధపీఠమైంది తారాదేవి వెలసిన అసామీ గుహాటీ షహరునందు బొడ్డు పడినచోట నాభి పీఠమైంది, యోగనిద్రాదేవి వెలసిన కామరూప దేశమందు ఒకచోట యోనిపీఠమైంది. గుహ్యకాళి వెలసిన నేపాళమునందు నొకచోట గుహ్యపీఠమైంది. శేకేశ్వరీదేవి వెలసిన అసామీ ముల్కుగోలపాడునందు నొకచోట అంగుష్టపీఠమైంది. కాళికాదేవి వెలసిన కలకత్తా యందే యింకొకచోట గుల్ఫపీఠమైంది. ఇంకను యిట్టి పీఠములు కొన్ని అక్కడక్కడ ప్రఖ్యాతిగాంచి యున్నవి.

కామాదేవి వేంచేసియున్న యోనిపీఠం సహయోని ముద్రల యోగస్థలముని చెప్పబడుచున్నది ప్రతి సంవత్సరం నిచట ఆషాఢ బహుళ త్రయోదశి మొదలగు నాలుగు దినములు అనగా త్రయోదశి, చతుర్దశి, అమావాస్య, శ్రావణశుద్ధ పాడ్యమీలు ఋతుకాలమనుచు స్త్రీలు మాత్రసే దేవి నారాధించుచుండుట యింయి సాంప్రదాయంబుగ జరుగుచున్నది పురుషులా సమయమున నచటచు పోరాదు పోయినవారికి కీడు తప్పదు ఈ మహారాణీ క్షేత్రమునకు రాజు విశ్వనాథుడు, మంత్రి బిందు మాధవస్వామి, క్షేత్రపాలకుడు భైరవుడు, గణనాయకు లేబదారుగురు, ఇచట లేని దేవతలు-తీర్థములు-మహిమలు మరి యెందును లేవని పురాణములు చాటి చెప్పుచున్నవి

యాత్రా విధానము

నాయకులారా! ఈ క్షేత్రమున యాత్రికులు నిత్య యాత్ర తిథి వార యోగ్య యాత్రికులు వార్షిక యాత్రలు పంగికోశ యాత్రలు గాక ఏకరాత్ర వ్రత దీక్ష, ద్విరాత్ర వ్రత దీక్ష, త్రిరాత్రి వ్రతదీక్ష లనేకంబులుగ చేయుచుందురు సూర్యోదయమునకు ముందుగానే మేల్కాంచి కాలకృత్యముల దీర్చుకొని గంగలో స్నానాదులు ముగించుకొని అన్నపూర్ణా విశ్వేశ్వరులను దర్శించుట ప్రథమ కర్తవ్యము

అనంతరమున ఒక క్రోసు దూరం నందున్న బిందు మాధవస్వామిని సేవించి, విశ్వేశ్వర మందిరం దగ్గరున్న ఢుంఢిరాజ గణపతి నారాధించి ఉత్తర ముగ ఒకటిన్నర క్రోసుదూరం నందున్న దండపాణి స్వామిని పూజించి కాల భైరవుని దర్శించి పడమర క్రోసుదూరం నందున్న కాశీమూర్తిని సేవించి వాయు వ్యముగా కొంచెం దూరం నందున్న గుహను చూచి గంగాపుష్కరిణిని తొల్చి విశ్వేశ్వర మందిరమందలి అన్నపూర్ణాదేవిని పూజించి మణికర్ణికకు పోయి మణి కర్ణికమూర్తి నారాధించి అచటనే స్నానముచేసి తిరిగి విశ్వేశ్వర సన్నిధికి వచ్చి నమస్కరించి తర్వాత వసతికి చేరు విధానమును నిత్యయాత్ర యందురు.

మిగిలిన యాత్ర విధులను గురించి చెప్పుటకు సమయము కాదు. మనం వెంటనే ముందు యాత్రకు బయలుదేరి వలయునని చెప్పిన సదానందయోగి గురు దేవులు తన శిష్యగణముతో కూడ బయలుదేరిపోయి గయా గదాధరలో మొదటి మజిలీ చేశారు

గంగా గదాధర క్షేత్ర మజిలీ

"నాయనలారా! త్రేతాయుగంలో వనవాసం చేయువచ్చిన సీతారామ లక్ష్మణులు కొన్నిరోజు నివసించినారట. ఒకనాడు సీతాదేవి ఏమీతోచక ఇసుకతో ముద్దలుచేసి పెట్టింది. ఆ క్షేత్ర ప్రధానం వలన ఆ ఇసుక ముద్దలు వారి పితృ దేవతలకు సంక్రమించినవి. శ్రీరాముడొచ్చినప్పుడు పితృదేవతలకు తర్పణాలు విడిచి పిండ ప్రదానములు చేయగ పితరులు మహారాజా మునుపే ముద్దలలో తీసుకున్నాము రాముని మనసు చాలా బాధించింది

ఆ పని చేసిందెవరని రాముడడిగాడు. సీత భయపడి "నాకు తెలియదు" అని బొంకింది. కాని ఫల్గుణీతీర్థం సదుగా నామె నిజం చెప్పింది. రాముడంతట ఆ ఊరు బ్రాహ్మణులు - తాళ్లను ఆమెపైన గోవు క్రమమైన పిండములు సీతగ పితృదేవతలు అంగీకరించారు. తన పొరపాటు రామునికి చెప్పినందుకు సీత ఫల్గుణి తీర్థంమీద కోపించి "నీవు దాసినదమ్మా అడుగువారి నేరం దాచలేవు కనుక ప్రజల కంటికి కన బడకుండ ప్రవహించు" అని శపించినదట. అందులనే వర్షములయందు తప్ప ఇతర దినములలో ఫల్గుణితీర్థం మీ క్షేత్రమున ఇసుక పొరల క్రిందుగా గాని నేలమీద ప్రవహించలేని కారణమును పెట్టలు దీనిని "అంతర్వాహిణి" అన్నారు.

ఒక పెద్ద మందిరంలో వరపీఠమైన మండపమునందు మూడు నిడివిగల చున్నని పాదముద్ర యున్నది. ఇది గయుని తలయందుంచబడిన శ్రీ మహావిష్ణువు పాదపద్మమని చెప్పబడుచున్నది. దీనిమీద పిండములువేసిన దినమెక్కువయు నుంచుదు. అటులనే ఈ క్షేత్రమున ఈ శివపాదము - కుమారస్వామి పాదము - బ్రహ్మపాదము - సూర్య పాదము - చంద్రపాదము - ఇంద్ర పాదము - క్రౌంచ

పాదము - గణపతిపాదము - మతంగపాదము - అగస్త్యపాదము - కశ్యపపాదము - త్రేతాగ్ని పాదత్రయమనునవి ముఖ్యములు

విష్ణుపాదమునకెదురుగా గదాధరస్వామి విగ్రహమున్నది దానికి ఎదురుగా రాతిగుడులు కన్పట్టుచున్నది కావున దీనికి గయా గదాధర క్షేత్రమను పేరు వచ్చినదని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణం సాగించి పోయి ప్రయాగలో బసచేశాడు

ప్రయాగ మహాక్షేత్ర మజిలీ

నాయనలారా! ఈ ప్రయాగ అలహాబాదునకు తూర్పు ఒకటిన్నర క్రోసు దూరాన నున్నది. దీనికి దక్షిణముగ గంగానది ప్రవహించుచున్నది దీనినే ధారా గంగ యీ ధారాసంగ మనియు సంగమ ఘట్టరాజ మనిపించిన సంగమము ఇచట గంగాప్రవాహము నీల వర్ణమాయన్నట్లు పాలవంటి శ్వేతవర్ణమును చూపి యాత్రికుల మనసు ఘనంగ సంతోషింపజేయుచున్నది నుడుగుచూపు త్రివేణి ఘాటుపై జేయ చూసిన రెండు నదుల మధ్యన పొట్టిదైన సంగమమని చెప్పవచ్చును అది యమున సరస్వతినదియు-దాని మధ్యనున్న సంగమ దేవాలయము చెప్పుదురు అనుమంత యున్నదాంతి సాయంత్రం పోయెదను

గంగ యమున సరస్వతి యను మూడునదులు కలిసిన త్రివేణి యిచ్చట ప్రవహించుచున్నది రాజా టోడరుమల్లు నిర్మించిన నాటి యమున వంతెనపైన కొమ్మరి సమీపంబు నొంగి యుండెడివట ఎవరైనను యా చెట్టు కొమ్మలమీద కెక్కి వారి కోరికలను తీరుచుకొనుట కీర్తి నిత్యముగను

ఇచ్చట సముద్రములు ఉప్పెనల వలె ఉప్పొంగుచుండు. అందువలన మహా ఎంతటివారైన నాదు భర్త రావలయునని - యుండెదరు ధైర్య సాహసములు గల ధీరుడు నాకు పతి కావలయునని - పెండ్లాడు గొప్ప కీర్తిగల ప్రభువు నాకు

పెనిమిటి కావలయునని చెప్పె ప్రవాహంబున దుముకుట చూసిన యొక మంగలి చెట్టునెక్కి పిటు ముప్పుటి నాలు ధాన్యాలు కావలయునని చెప్పె నీటబడి మరణించి నందున నటింకను మరుజన్మమున భోజరాజై పుట్టి వారి ముగ్గురును వివాహంబు లాడెనని గ్రంథములు తెలుపుచున్నవి

సాహసంయుకుడు బదరీ నారాయణాశ్రమమునకు వాయువ్యమున ఉన్న కమలాలయమనే చెరువుతో పాటు దేవళ్ళ రాజమార్గమునకు ఎడమవైపు పారి సర స్వతితో కలసి బ్రహ్మావర్తమునకు యాత్రగా బని గంగ బదరీ కేదారములతో నేటికి కలిసినంత భగీరథయును నాయుముద్ధరించి హస్తినాపురమునందున్న ముందుకు సాగి పెద్దాపూర పేరుగా పయనించి రాజేశ్వరమునందు పురముగా సాగి సం గ్రమములో గలియుచున్నది. అటునే యమునానది గంగోత్రికి ఎడమవాయువ్య మూలగా ప్రవహించి, పిండిగిరినుండి హస్తిన బృందావనం మధుర ఆగ్రా నగ రముల దాటుచువచ్చి ప్రయాగ మధ్యము మీదుగా పారి, భగీరథిలో కలియు చున్నంయున త్రివేణి సంగమమైంది

ఈ ప్రాంతీయులయిన గంగాపుత్రులు నీటిలో తేలుచున్న బల్లలమీద పడవల నుంచి యాత్రికులచేత త్రివేణినది పూజయు, ముక్తియుష్కుల చేత పేరి సముద్రానములు చేయించెదరు. ఇదియొక గొప్ప యాత్రాస్థలం ఇక్కడకు దగ్గరలో భరద్వాజాశ్రమమున్నది రావణవధానంతరమున రాముని పిల్చిన భరద్వాజముని ఆతిథ్యము నిచ్చినట్లు చెప్పబడుచున్నది ఇంతను ఇంత నేరములైన మాటపగ్గిన పవిత్ర స్థలములు కలవని వివరించిన సదానందయోగి మరిదినంటున ప్రయాణము సాగించిపోయి అయోధ్యలో మజిలి చేశాడు.

అయోధ్యా పుర క్షేత్ర మజిలీ

నాయనలారా! మనమిప్పుడు మజిలి చేసిన యీ అయోధ్య నాటి శ్రీరామచంద్రునిచే పాలింపబడిన పట్టణము ఆనాటి రామ పరిపాలనలోని

అయోధ్యాపుర మొత్తంనూ సరయూ నదిలో కలిసిపోయినట్లు చరిత్ర చెప్పుచు న్నది. అనను అనాటి కొన్ని మందిరములు ఇతర కట్టడములు మాత్రము మనకి నేడు కనుపిస్తున్నవి. రాముని దర్శించుచున్న యాత్రికులకు కనుపించి ఆనందింపచేయుచుండును

ప్రస్తుత మీ సరయూ నదీ తీరమున నిర్మించబడిన రామఘాట్-భరత ఘాట్-లక్ష్మణఘాట్-శత్రుఘ్నఘాట్ - హనుమాన్‌ఘాట్ - వశిష్ఠఘాట్ - వాల్మీకి ఘాట్ - సుగ్రీవఘాట్-విభీషణఘాట్-స్వర్గద్వారఘాట్ మొదలయిన క్షేత్రములెన్నో ఉన్నవి. క్షేత్రముతో - దశరథ మహారాజు అయోధ్యను పాలించాడు. అయనకు కౌసల్య, సుమిత్ర, కైకేయి యను భార్యలు ఉండేవారు. వారికి చాలాకాలానికి శ్రీరాముడు, భరతుడు, లక్ష్మణుడు, శత్రుఘ్నుడు అను నల్వురు కుమారులు కలిగారు

అన్నదమ్ములంతా పెరిగి పెద్దవాళ్ళయ్యారు. మిథిలానగరమేలే జనక మహారాజు పుత్రికలతో వారికి వివాహాలయ్యాయి. శ్రీరామునకిప్పుడు ఇరవై యేండ్లు అయినను రాముని పట్టాభిషేకం చేయించాలని తన్ని ఏర్పాట్లు చేయించాడు దశరథ మహారాజు. ఆ సంగతి కైకేయికి తెలిసింది. ఆమెకు దశరథుడు పూర్వము రెండు వరాలిచ్చియున్నాడు. ఆ వరాలిప్పుడు కావాలంటూ కైకేయి రాముని పదునాలుగేండ్లు వనవాసం పంపించి భరతుని రాజ్యాభిషేకం చేయమని కోరింది

ఆ కారణంగా విధి అడ్డం తిరిగింది. శ్రీరాముడు భార్య సీతను, తమ్ముడు లక్ష్మణుని వెంటబెట్టుకొని దండకారణ్యం వెళ్ళాడు. అక్కడ రామునికి రాక్షసులతో వైరం సంభవించింది. హనుమంతుడు సుగ్రీవుడు నలనీలాదులు మొదలయిన మిత్రుల సాయంతో లంకాధిపతి అయిన రావణునికూడ చంపి విజయవంతంగా తిరిగి అయోధ్యకు చేరుకున్నాడు శ్రీరాముడు. దానినే రామాయణమంటారు. ఇప్పటికీ ఇక్కడ రామాయణానికి సంబంధించిన శిలలు చాలా గలవని వివరించిన సదా నందయోగి మరుదినమున ప్రయాణము సాగించిపోయి మథురలో మకాం చేశాము

మధురాపురక్షేత్రమజిలీ

నాయనలారా! యమునానది యందుతోని యున్న మధురాపురము నగరముగా నున్నయట్టి పల్లెలు సమీపమున సుందరిపోయినను రాధకృష్ణులతో కృష్ణ మలుపారిమున్న సున్నది. ఈ ప్రాన్తమైన యీ నగరమందే గోకులము, బృందావనము వేణువనము ఎయాటవనము తాళవనము గోవర్ధనవనము మానస సరస్సులను పుణ్యక్షేత్రము లనేకములున్నవి

ఇచట పేరుగాంచిన ఇరువదైదు ఘట్టములలోను విశ్రాంతిఘట్టు మొదటి అనగా నాడు కంసుని జంపిన తరువాత శ్రీకృష్ణుడు విశ్రాంతితై శయనించిన ప్రదేశము దీనికి చేరువనేయున్న మందిరములో శ్రీకృష్ణ పాదములనబడు శిల లనేకములున్నవి. యాత్రికులు స్నానము చేసిన పిమ్మట శ్రీకృష్ణపాదము నభిషేకాములతో సేవించుటాచారమై యున్నది

మధుర యందలి దేవళములకు లెక్కలేదు వానిలో ద్వారకానాథ మందిరము గొప్పది స్వామి సన్నిధిలో ఎదుట బ్రహ్మ యొక్కటిదేవి మూర్తి దర్శనమిచ్చుచున్నది ఆలయము అత్యంతమనోహరముగానున్నది గతించిపోయిన యుగములలో మునులేగాక ముక్కోటి దేవతలు జపతపో నియమంబుల పాటించుచు నివసించిన ఆశ్రమములు నేటికిని మనకు కనపడుచున్నవి.

మధురకు నైఋతి భాగమునందున్న తెల్లని లింగమును భూతేశ్వరు డందురు. ఆ శివలింగమున గౌరక్రమ్మ ముఖము కలదు. పురాతనమై యున్న యీ స్వామిని కృత త్రేతాయుగాలలో చేవ మునీంద్రులతే గాక ద్వాపరమున కంసుడు మొదలయిన వారారాధించారు. కలియుగంబున యాదవ రాజుల సేవలందుకొనిన చరిత్రములున్నవి స్వామివారి దేవి పేరు పాతాళసిద్ధేశ్వరి ఆలయము దేవాలయ ప్రాకారము నందే వెంచేసి యున్నారు

అచటకు కొంతదూరంలో శ్రీకృష్ణ జన్మస్థానమున్నది అన్నపూర్వం మధురను పాలించే ఉగ్రసేన మహారాజు కుమారుని పేరు కంసుడు ఉగ్రసేనుని



తమ్ముడగు దేవకుని పుత్రిక దేవకీదేవిని ఉగ్రసేనుడు తెచ్చి తన కన్నబిడ్డ వలెనే పెంచి పెద్దయ్యాక వసుదేవునికిచ్చి వివాహం చేశాడు. కంసుడు తన చెల్లెలిని బావను రథంమీద కూర్చుండబెట్టుకొని అత్తవారింటికి చెల్లెలిని విడిచి పెట్టుటకు వస్తున్నాడు. ఆకాశవాణి బిగ్గరగా "ఓయీ కంసా! నిన్ను చంపే శత్రువు నీ చెల్లెలి ఎనిమిదవ గర్భమున పుట్టనున్నాడ'ని చెప్పింది. ఆశ్చర్యాలోచించిన కంసరాజు 'చెల్లెలు ఉండబట్టే ఈమెకు కొడుకు పుట్టేది? ఎందుకు? ఇప్పుడే ఈమెనే ఖడ్గం ఝళిపించుకొని వెంటనే వధించబోయాడు. వసుదేవుడు భార్యను చంపవద్దని బ్రతిమిలాడాడు కాని ప్రయోజనం లేకపోయింది.

చివరకు వారికొక విధంగా రాజీ కుదిరింది. దేవకికి జన్మించిన కుమారులు పుట్టినవాటే తన వద్దనే యుంచే నిర్ణయంపై వారిద్దరిని వెనుదిరిగి తీసుకొని వచ్చి చెరసాలలో బంధించాడు కంసుడు. తరువాత శ్రీమన్నారాయణ మూర్తి దేవకి గర్భాన ఎనిమిదవ కుమారుడుగా జన్మించినచోటే ఇది యని వివరించిన సదానందయోగి మరుదినమున ప్రయాణం సాగించి పోయి గోకులంలో మజిలీ చేశాడు.

గోకుల మహాక్షేత్ర మజిలీ

నాయనలారా! మధురకు మూడు క్రోసుల దూరంలో ఈ గోకులమున్నది. ఇప్పుడిది లెక్కకు మించిన తీర్థములు ఘట్టములున్నవి. నాడు చెరసాల యందుంచబడిన దేవకీ వసుదేవులకు శ్రీహరి దర్శనమిచ్చి 'పుణ్యదంపతులారా! నేను కంసాది దుష్టులను సంహరించ మీకడుపున పుట్టబోవుచున్నాను. కాని నేనిం దుండరాదు. వ్రేపల్లెలోని నందునిభార్య యందే యశోదకు యోగమాయ శ్రీయను పేరున స్త్రీ శిశువుగా జన్మించియున్నది. నన్ను మీరు మద్దిమరేయి యందే వ్రేపల్లెకు గొనిపోయి యశోద ప్రక్కలో పరుండబెట్టి ఆమె చెంతనున్న మాయను దెచ్చి కంసున కీయండి" అని చెప్పి మాయమయ్యాడు

దేవదేవుని మహిమచేత చెరసాల బీగములు వాటంతట నవే యూడి పోయినవై కాపలివాండ్రు మూడుగప్పి నిద్రకోడంగినారు యమునా నది దారి యిచ్చింది వసుదేవుడు వ్రేపల్లెలో ప్రవేశించిన చోటును "నంద మహలు అని" చెప్ప బడుచున్నది అయితనే గోప్యాసు గాంగునున్న చిన్నిపృథ్విస్త్ర మున్నదిన్నచోటు గోవర్ధనగిరి నెత్తిన స్థలము యిపోదాసంటులు బ్రహ్మాన్ని పూయలతోస్తైతో నుంచి చూపిన దృశ్యములు కాలక్రమానిలో యింటి మోహమాయను చూచి విస్మయమెందిన విధము లీలాంటితో చేయబడెన అసంఖ్య నడుమనున్న మదనమోహన కృష్ణ ప్రతిమల సన్నిధిలో నవమినాడు డిబ్బెల కండుగని చూడ గలము

యమునానది తీరమునందే నాడు బాలకృష్ణుడు నివసించిన ప్రదేశ మును హాచుకొని యున్నవాటు యాత్రికులు సందు వోర్లి గింకలు పెట్టించిన తర వాత నచట ఇల్లు మాదిరి గీతలుగీచి మంత్రము ద్వారా దేవతల నా వాహనము చేసినాడు శ్రీకృష్ణుడు తినిన మన్నును యిసుకతో కలిపి పాయగ భక్తులు కాను కలు సమర్పించి ఆ మన్నును భక్తితో గొనిపోయి భూజింపురు మరియు నాడు గోకులమునకు తూర్పుదిక్కున గోవింద కుండమున్నది శ్రీకృష్ణుడు పూతనను చంపిన చోటని గోవింద కుండమున యాత్రికులు స్నానములు చేయుదురు కాని దానికి తూర్పాగ్నేయములుగా పురాతన గోకులమున్నది యశోద చల్ల చిలికిన చటయనే చెప్పుచున్నారు అందు చాలాకాలమునాటి రాతి కట్టడములు మనకిపుడు కినబడుచున్నవి.

గోకులమునందు నాటి శ్రీకృష్ణలీలలు సంబంధించిన దృశ్యములన్నియు కలవు మరియు సందలి తీర్థములు - క్షేత్రములు - దృశ్యములన్నియు మహా పవిత్రము లయినవని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణము సాగించిపోయి బృందావనంలో మకిలీ చేశాడు

బృందావన క్షేత్ర మజిలీ

నాయనలారా! మధురా నగరమునకు గోకులము వలెనే ఈ బృందావనము కూడా మూడు క్రోసుల దూరమున యమునా నదికి దక్షిణముగ నున్నది తిరుపతి తీర్థక్షేత్రమునకు లోపములేదు శ్రీమహావిష్ణువు చెప్పిన బంధంబున వేంకటాద్రినుండి తిరిగి వచ్చినందునే తలుపులు మూసబడినవై, "కాత్యాయనీ" యని తొలి పేరు పూసింది

చోరాఘాటునందు కృష్ణుడు యమ్మెతలతో ఆటలాడినచోటు భ్రమర ఘట్టం మనబడుచున్నది హనుమంతుడు శ్రీకృష్ణ నారధించినచోటు హనుమద్ఘట్టమని గోపికలు స్నానములు చేయుచుండ బాలకృష్ణుడు చీరెలపహరించినచోటు చీరాఘట్టమని నందబాలుడు గోపికలతో వాగూడి ఆటలాడినచోటు రాసక్రీడా ఘట్టమనియు చెప్పబడుచున్నవి దానికి దక్షిణముగ రాధా మందిరమున్నది

నాడు శ్రీకృష్ణుడు కాళింది మడుగులో కాళీయుని తలమీద చిందులు త్రొక్కిన చోటునందే కాళీయఘట్టమున్నది. ఆ పరిసరములందు కాళీయునిగా పోల్చుకొనదగిన నిలువెత్తుపుట్టయు, యశోద నందుల ప్రతిమలు, శ్రీకృష్ణమూర్తి, ప్రసన్న వేణుగోపాల విగ్రహాలు కలవు. బంశీఘాటని చెప్పబడుచోటున బలరామకృష్ణుల చరణంబులు కదంబ వృక్షము క్రిందనున్న దృశ్యములు నున్నవి

బృందావనమునుండి మధురా నగరము పోవు మార్గమున యమునకు ఉత్తరముగ అక్రూర మందిరము, దానికి సమీపమందలి వనములో భైరవాలయమునకే గాక, సేవాకుంజరమను పేరుననొక పవిత్ర స్థలమున్నది అచట నివసించు వారు శ్రీకృష్ణ పాదములను రాగితోను, వెండితోను, బంగారముతోను అమ్ముకొనుచున్నారు. భక్తాదులు వారి శక్తికిం దగిన పాదములను కొని పూజించుకొనుచున్నారని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణము సాగించిపోయి గోవర్ధన గిరి మజిలీ చేశాడు

గోవర్ధనగిరి క్షేత్ర మజిలీ

నాయనలారా! మనమిప్పుడు మజిలీ చేసిన యీ గోవర్ధనగిరి మధురాపురికి యేడు క్రోసుల దూరమున నున్నది శ్రీకృష్ణుడు గోవులను గాయుచుండ బ్రహ్మాది దేవతలంతా కృష్ణుని శక్తి పరీక్షించాలని కోరిక కలిగియుండగా దేవేంద్రుడందుకు అప్పటి కప్పుడే కాలమేఘాలను రావించి కుండపోతగా వాన కురిపించాడు కృష్ణుడది గమనించి వెంటనే తన చిటికెనవ్రేలి గోటిమీద నా గోవర్ధనగిరి సమాంతరంగా ఎత్తి తన ఆవులమీద గోపాలురమీద చినుకైనా పడకుండా కాపాడాడు.

ఆ కొండ చుట్టూ ప్రదక్షిణలుగా ప్రాతి రాలపరుసతో పంతెన్నులు కన్పట్టు చున్నది దానికి దగ్గర నొక తటాకము వెండుగ చీలి బ్రహ్మతీర్థమనియు వేరొక మానసగంగ యనియు నామముల నొందినది గోవర్ధనగిరి కి పడమర భాగమున గ్రామమున్నది చుట్టూ చిన్న చిన్న మందిరములు మాత్రమున్నవి. ఆ మంది రంలో ఒకదానియందు గుండ్రముగా గాక, సలుచదరముగా మలచబడిన రెండు సాలగ్రామములున్నవి వానిలో యూర్ధ్వమున్న లింగము పేరు నందుడు మధుర నున్న శ్రీకృష్ణవిగ్రహము నలయివాడు పాలతో నభిషేకించి పూజించుటాచారమై యున్నది

ఇప్పుడు పడమటి భాగమందలి గ్రామములోను కొన్ని మందిరము లున్నవి నవనీతేశ్వర మహాదేవుడు, మానసదేవి ప్రతిమలు-శ్రీకృష్ణమూర్తు లున్నవి వానిలో గోవర్ధనగిరి నెత్తిన బాలకృష్ణ విగ్రహము ప్రధానమైనదని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణము సాగించి పోయి పాటలీపుత్రంలో మజిలీ చేశాడు.

పాటలీపుత్ర క్షేత్ర మజిలీ

నాయనలారా! పూర్వము మహేంద్రుడు పాటలియును ధర్మపతియు పుత్రుడు అను యువకుడు ధార్మికుడై ఈ నగరం నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది ఇరువది నాలుగు క్రోసుల దూరమున్న ఈ పాటలీపుత్రము గంగానదికి దక్షిణమున నున్నది ఇచ్చట ఏకముఖ, ద్విముఖ, త్రిముఖ, చతుర్ముఖ, పంచముఖ శివలింగము లనేకములు ప్రతిష్ఠ చేయబడెను అన్నిచోట్ల దేవాలయములున్నవి రాజవీధులన్నియు సమస్త వస్తువులు లభించు అంగడులతో అలంకరింపబడి యున్నవి

పాటలీపుత్రము యొక్క రాజధాని మొదటి పేరు కాళికాపురా కాళికాపురి యనగా కాళికాదేవి నెలకొనిన చోటని యర్థము ఇచ్చట కాళికాదేవి పాలనము నాలుగుతో ... ఉన్నది ... నాటికిని అమ్మవారియాలయము ... చాల ... నున్నది కాళి ... క్రోసుల విస్తీర్ణమైనది. ఈ క్షేత్రములలో కోటి లింగములున్నవని ఇక్కడివారి ప్రతీతి వానిలో ప్రముఖమైన భువనేశ్వరస్వామి లింగములనే దీనినే భువనేశ్వరస్థలం మనుచున్నారు లింగరాజని ప్రసిద్ధికెక్కిన ఈ స్వామి స్వయంభూవని కొందరు బ్రహ్మదేవుని ప్రతిష్ఠయని మరికొందరు చెప్పుచున్నారు ప్రస్తుతము ఉన్న దేవతామూర్తులు ... లంకమున్నవి

ఈ పాటలీపుత్రము నందున్న ఆలయములు మహా శ్రీమంతులు నగర వైభవాది విశేషములతో వర్ధనాలంకారములు శ్రీ భువనేశ్వర స్వాములవారికి వార్షిక భోగములు నిరాటంకముగా జరుగుటకు గాను ... ప్రభువులిచ్చిన గ్రామములు ఇంకా దాయములు పుష్కలముగా నున్నవి

భువనేశ్వరాలయం మిగుల శోభాయమానము దేవళము ... చిన్న చిన్న కోవెలలో ఏకామ్రేశ్వర, విశ్వేశ్వర, ఉగ్రేశ్వర, బాణేశ్వర, లక్ష్మణే శ్వర, చిత్రగుప్తేశ్వర, వైద్యనాథేశ్వర, సోమేశ్వర, యమేశ్వర, ఉత్తరేశ్వరులే

గాక పరివారమూర్తులు కొలువుదీరి ఉన్నారు. అంతేగాక గణేశుడు, కుమార స్వామి, భువనేశ్వరి, నంది, లింగరాజు, పార్వతి, సావిత్రి, చంద్రుడు, కల్పములు మొదలయి నవి తమస్థానములలో నెలకొల్పబడినవి. నిరంతరము భక్త సేవింపబడుచున్న భువనే శ్వరస్వామిని దర్శింపదలచినవారు సమతలమునుండి మెట్లమీదుగా క్రిందికి దిగ పోవలయును. ఇచట ఏ కులమువారయినను స్వాములవారిని తాకి స్వహస్తములతో పూజించుకొనవచ్చును.

బిందుసరసి తీరంబున బ్రహ్మాలయమున్నది. గయను శిరోగయయనుటాడి పోటును నాభిగయయని, పీఠమును పాదగయ యనియు చెప్పుచున్నారని వివ రించిన తదనంతరమా యోగి మదినిండిన ప్రయాణము సాగించి పోయి పురుషోత్త ములో మజిలీ చేశాడు.

పురుషోత్తమ క్షేత్ర మజిలీ

నాయనలారా! ఈ పురుషోత్తమ క్షేత్రమునకే జగన్నాథక్షేత్రమనియు నామాంతరము. ఇది సముద్రతీరమున కించుక పైభాగమున నున్నది. శ్రీ జగ న్నాథాలయము నీలశైలగ్రామ మధ్యభాగమున నున్నది. ఇచట స్వామి సుభద్ర బలభద్రులతోగూడి యున్నాడు. నగరం విశాలమయిన వీధులతో సుందరముగ నున్నది. యాత్రికులు, సాధువులు, భక్తులు మొదలయినవారు బసచేయుట కను కూలంగ నెన్నియో మఠములు సత్రములు నిర్మింపబడినవి.

గ్రామమునకు తూర్పుగ క్రోసు దూరమున నింద్రద్యుమ్న మహారాజు నిర్మించిన మందిరములున్నవి. జగన్నాథస్వామి రథోత్సవమునకు పోయినప్పుడా మందిరములో నివసించుచుండు. స్వామివారి దేవళమును చుట్టుకొని ఎన్నియో శిల్పములున్నవి. నైఋతి భాగమున అక్షయ వటవృక్షం ఆగ్నేయమున పెద్ద వంట శాల, ఉత్తరమున ముక్తి మంటపము, దానికి తూర్పున రోహిణి మండపములు మొదలగునవి కలవు.

గర్భాలయ మందలి వేదికమీద ఎరుపు ముఖముగల సుభద్రాదేవియు, ... తెల్లని ముఖముగల బలరాముడు, ... నీల ముఖముగల జగన్నాథ స్వామియు దర్శనము ఇచ్చుచున్నారు. వారిచుట్టును ప్రదక్షిణం చేయుటకు ... నిర్మింపబడినది. ప్రతిదిన మిచట ... రెండు వినియోగములు చెల్లు... స్వామికి నైవేద్యమిచ్చిన తరువాత అదే మందిరంలోగాని ... ప్రసాదముగాని, భక్తులు ... స్వామి ప్రసాదము ... ఆ సమయమందున కులమత విచక్షణలుండవు ఎంగిలి ... జగన్నాథ ... జగన్నాథస్వామి ప్రసాదమనని ... ఎంగిలిపైనను ... మహిమ ... జగన్నాథ క్షేత్ర మహాత్మ్యమును మిక్కిలిగా ... పురాణములు ... చెప్పుచున్నవి

రోహిణీకుండ మహాత్మ్యము

నాయనలారా! జగన్నాథ మనబడుచున్న ఈ పురుషోత్తమ క్షేత్రం సముద్రతీరాన ఇది యోజనము పొడవున-నున్నది. దీనిని గురించిన ఇతిహాస మొకటి వినుడు. కృతయుగంబున హిరణ్యాక్షుడను రాక్షసుడు భూమిని చాపచుట్టగా చుట్టి సముద్రమున దాచియుంచాడు ... శ్రీమహావిష్ణువు వరాహావతారం ధరించి హిరణ్యాక్షుని ... సంహరించాడు. అంతట బ్రహ్మదేవుడు సముద్ర తీరమందలి పురుషోత్తమ క్షేత్రం నిర్మించిన తరువాతనే సృష్టికార్యం మొదలుపెట్టాడు.

తన సృష్టియందవతరించిన జనులకు ముక్తిమార్గము ... చూపవలయునని తలంచిన బ్రహ్మ నారాయణమూర్తిని ప్రార్థించాడు. నారాయణుడు ప్రత్యక్షమై ... "ఓయీ! చతురాననా! ఈ సముద్రతీరమున నీలాచల మొకటి

[illegible] ది మీ మాటలు నా మందిరము తెర్చి తలుపులకు తాళములు వేయిం [illegible] రాత్రి లోపలనే యుండి శిల్పములను చేయుదును నేను పిలుచుటకు వచ్చి [illegible] మరల ఆపదయొందినను తలుపులు తెరువుము" అనగా రాజంగీకరించి [illegible] వేశాడు

[illegible] ప్రారంభించి పది దినములైనది

రాణిమహల మనసులో "అయ్యో! లోపలనే యున్న [illegible] లిన్ని దినములనుంచి భోజనములను చేయుచుండెనే" యని తలంచి మందిరం తలుపులు [illegible] ప్రయత్నించింది. అల్లిమాట కాదనలేక ఇంద్రద్యుమ్నుడు తలుపులు తెరచి మందిరంలోకి [illegible] యాశ్చర్యమయ్యాడు. రాజసేవకులంత వెదికినను, ఎక్కడ [illegible] అప్పటికే దేవతామూర్తులు [illegible] మిగలని రూపములన్నియు చెక్కడం పూర్తి అయినది.

ఇంద్రద్యుమ్నుడంతట జరిగినదానికై చింతించి బ్రహ్మదేవునియొక్కట [illegible] ప్రత్యక్షమడిగెను. నా [illegible] "నరపాలా! నీవా విగ్రహమును [illegible] మించిపోయినది. మీ పాండ్య బ్రాహ్మణుల [illegible] జగన్నాథస్వామి ప్రతిష్ఠయు, పూజాది వైభవములు జరుగును. వైశ [illegible] నీవింక యుండకపోయి వార్షికముగా స్వామి రథోత్సవము చేసి [illegible] గావింపుము. నేనప్పుడు పది దినములు విడిది చేయుటకై [illegible] నిర్మింపుము మరియు నచట నీ పేరు నొక జలాశయమును [illegible] ఇంద్రద్యుమ్న సరోవరంబున భక్తాదులకు స్నానము చేసినను [illegible] చేసినను కైవల్యము తప్పక సిద్ధించగల"దని చెప్పి [illegible]

ఆనాటినుండి ప్రతి సంవత్సరం ఆషాఢశుద్ధ విదియ నాడు జగన్నాథ స్వామి రథోత్సవము జరుగుచున్నది. అచటి సముద్రతీరమున [illegible] ఆ పది దినములలో స్నానములు చేసినవారు పవిత్రము [illegible] సదానందయోగి ఉపదేశంబున ప్రయాణం సాగించి [illegible] మజిలీ చేశాడు

కూర్మేశ్వరాలయ చరిత్ర

నాయనలారా! పూర్వము దేవదానవులు అమృతం కొరకు పాల సముద్రము తరచినపుడు శ్రీహరి తాబేలు రూపం దాల్చి వారికి సాయం చేశాడు తరువాత వారికి అమృత కలశం లభించింది ఆ శుభ సమయంబున మాధవుడా కూర్మవతారమునందే శివలింగమును ప్రతిష్ఠించి పూజించినందున ఇచటి స్వామికి కూర్మేశ్వరుడనే పేరు వచ్చింది

తరువాత చాలాకాలానికి రామానుజాచార్యులవారు వైష్ణవ ప్రచారం చేయు సమయమున నీ యాలయము సందోటనాడు నిశీథముగ ప్రవేశించి స్వాముల వారికి శంఖచక్రాది భూషణంబుల నలంకరించి ఎవరికిని తెలియకుండ తిరిగిపోయాడు. మరు దినంబున మధ్యవర్తులతో కలిసి తలుపులు దీయించి ఈ స్వామి వైష్ణవుడేనని యొప్పించెననియు, పంచరాత్ర విధానంబున నీ క్షేత్రమును గూడ తిరుపతిగా మార్చెననియు-నాటినుండి కూర్మేశ్వరుడు కూర్మనాయకస్వామిగా మారెననియు జనవాటి వినబడుచున్నది

పూర్వకాలంబున శ్వేతకేతుండను రాజు దీక్షబూని కళింగ పట్టణమందు నెలకొనియున్న కర్పూరేశ్వర సన్నిధిలో కొన్ని దినంబులు, శింగపురమునందు నెలకొనియున్న సుందరేశ్వర సన్నిధిలో కొన్ని దినములు, సముద్రతీరము నందు నెలకొనియున్న రామలింగేశ్వర సన్నిధిలో కొన్ని దినంబులు ఈ కూర్మక్షేత్రమందు నెలకొనియున్న పాతాళ సిద్ధేశ్వర సన్నిధిలో కొన్ని దినంబులు ఘోర తపమాచరించాడు.

పరమేశ్వరుడంతట వానికి సాక్షాత్కరించి "శ్వేతకేత మహారాజా నీ భక్తిప్రపత్తుల కానందించాను నీవు తపమాచరించిన ఈ అయిదు క్షేత్రములందును నేను స్వయముగ ప్రసన్నుడనై యుంటాను. నన్నారాధించిన వారికి సమస్త భోగముల నిచ్చెదను మందియ్యది మహాప్రభావముగల దివ్యక్షేత్రము

గాంచున్న"దని చెప్పి యుద్ఘాటించెను రామానుజాచార్యులవారు యీతిరుమల ప్రతిష్టించిన శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామి మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత బద్రీనారాయణస్వామి మూర్తులు, లక్ష్మణ సమేత సీతా కోదండరామస్వామి మూర్తులు నిజము ప్రశస్తములై యున్నవి నేటికీ యీ మూర్తులన్నింటికి నిత్య నైవేద్యములు చెల్లుచునే యున్నవి సముద్ర తీరమునందు వెలసియున్న యీ యుదా, లయంబున నెంతమాత్రమును సముద్ర ఘోష వినపడక పోవుట మహాశ్చర్యకర మగు ది యేమి

ఇచటి హర్మాకుండిక యను జలాశయము నందు ప్రతి మాఘ శుద్ధ సప్తమి నాటికి కాశీనుండి గంగ వచ్చుచున్నది యాత్రికులిందు స్నాన పానదానములను నిర్వర్తింపవలెనని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణము సాగించి పోయి అరసవల్లిలో మజిలీ చేశాడు

అరసవల్లి క్షేత్ర మజిలీ

నాయనలారా! అరసవల్లి మొదటి పేరు హర్షవల్లి. సూర్యనారాయణమూర్తి యిచట ప్రముఖ దైవము భక్తాదుల కభయ ప్రదానము నిచ్చుచున్న సూర్య మూర్తి సుందరముగా నున్నది సూర్యాలయమందు యొక కోనెలలో శివలింగమున్నది! ఇచట పుష్కరిణితో శుచులయిన వారిని పూర్ణాయురారోగ్యములు - తేజస్సు - భాగ్య భోగములు కైవల్యమును సిద్ధింపగలవు

సూర్యునకు ప్రియమయిన ఆదివారము లందిచట స్వామికి వేడుకలు జరుగుచున్నవి ప్రతి మాఘ శుద్ధ రథసప్తమేలలో మహోత్సవము లగుచున్నవి. పుట్లకొలది పంచదార కలిపిన వేడిపాలను అమృతకుండియను పేరున స్వామికి ఆర గింపు చేయించిన తరువాత త్రాగదలచిన వారికి తీర్థప్రసాదములుగా నిచ్చుటయు వారు త్రాగుటయు నిచటి సాంప్రదాయం

ప్రయాగవాటి యనంబడు తాయవాడ గ్రామంబున సిద్ధేశ్వరుండను లింగము, మురుల గ్రామంబున ఉత్తరమున సోమేశ్వరుడను లింగము, సంగమాగ్రహారమునను తూర్పుగ సంగమేశ్వరుడను లింగము, శ్రీకాకుళంబున కోటీశ్వరుండను లింగము, చెన్నపల్లియందు మణినాగేశ్వరుండను లింగములై యను ప్రసిద్ధము లయినవి

మహాభారత యుద్ధం సమీపించింది బలరామకృష్ణులు వారికి బంధువులు అను శ్రీకృష్ణుడు పాండవ పక్షపాతియని తెలిసికొనిన బలరాముడు తమ్ముని తోడ లేక తీర్థయాత్రలకు బయలుదేరాడు అయన దండకారణ్యములో సంచరించుచుండగా, పచ్చరితోని యా కొండనేలల యందెక్కడన్న నీరు దొరకక దాహం వేసి వచ్చింది ప్రస్తుతంబున వనసే గారి ముందు మంచు ప్రజలకయినా సుమయోగ ముదపలయునను తలంపున చేతగల నాగలిని భూమిమీద సచ్చుకచ్చుకగొట్టుమ ఉమ నించెను వాడా బలరాముని నాగటికిం దెగినచోటు అందుపయించిన జలధారలు ప్రవహము స్వర్ణముఖి, వంశధార, ఘుంఘూవతి, లాంగలి నదుల నామములతో ప్రవహించుచున్నవి. నాడు లాంగలీనది యందే బలరాముడు స్నానము చేసెను పురాణములు తెలుపుచున్నవి.

బలరాముడప్పుడు శ్రీకాకుళంబు సందోక లింగమును ప్రతిష్ఠించె మృష్టి మొనరించారు. బుజ్జభోక్తగా విచ్చేసిన దేవేంద్రుడు దశమివారి భక్తిప్రపత్తుల దాసం దించినంతన వారికి సకలైశ్వర్యములు సమకూరుట కుపాయము నాలోచించి బ్రహ్మ విష్ణు మహేశ్వరాంశలు గలట్టియు తర్మసాక్షి అయినట్టియు తేజోమూర్తియు నైన సూర్య ప్రతిష్ఠ స్వయముగ చేసెనట్లు క్షేత్ర మహాత్మ్యములు చెప్పుచున్నవి

నేను చూచినంతలో ప్రపంచమునందు సూర్యాలయ మీ యరసవల్లిలోనే కలదు కోణార్క అనుచోట పూర్వమొక మహారాజాదరణమున శిల్పాచార్యులు పతి మనోహరముగ నిర్మించినట్లును వినుచున్నాము అచట దైవాంశ సంభవులైన మహాశిల్పి బ్రహ్మ ఒక పెద్ద శిలయందు రథము, రథచక్రములు, ఆశ్వములు

మొదలయిన వానినన్నింటిని జీవకళ ఉట్టిపడే లాగున నిర్మించాడు. శిల్పి పిమ్మట తొలినాటిదేయి శిలాశిల్పమైయున్న రథమునెక్కి గుర్రములకు ప్రాణప్రతిష్ఠ గావించి, కొరడచే నదిలించినంత రథము కదలుచు పెక పెక ధ్వనులు చెలరేగెను. అది చూచిన పెద్ద శిల్పాచార్యులు వెంటనే గుర్రముల కాళ్లు నరికివేయగా అవి యథాపూర్వముగ శిలా ప్రతిమలై నిలిచిపోయినందున నేటికిని మనకు కనిపిస్తూ ఉన్నవి. ఈ కోణార్క సూర్యాలయ చరిత్ర చెప్పుచున్నామని వివరించిన సదానందయోగి పరుపెత్తుకొని ప్రయాణం సాగించిపోయి సింహాచలంలో విడిదిచేశారు

సింహాచల క్షేత్ర మజిలీ

నాయనలారా! ఇది నరసింహ క్షేత్రం విశాఖపట్టణమునకు సమీపమున ఉన్నది. విశాఖ రేవు సుందరమైన గొప్ప పట్టణం ఓడలు నిలయుటకు యంత్రములను నిర్మాణమునేయు కర్మాగారము ఉన్నది మరియు నన్నియో గొప్ప సంస్థలున్నవి నగరము సముద్రమునకు యొడ్డున (హార్బరు కలిగియున్నది) పట్టణము నందు గొప్ప వ్యాపార కేంద్రములు, కర్మాగారములు మిక్కిలిగా నున్నవి.

పూర్వం హిరణ్యాక్ష హిరణ్యకశిపులనేవారు దానవ సోదరులు, వారి బాధలు భరింపలేక దేవమునీంద్రులు శ్రీహరితో మొరపెట్టుకున్నారు. అంత మహా విష్ణువు వరాహావతారం ధరించి తమ్ముడగు హిరణ్యాక్షుని చంపివేసినాడు అన్నఅయిన హిరణ్యకశిపుడు విష్ణువుమీద పగదీర్చుకొనుటకు పంతముపట్టి యున్నాడు

రాక్షసరాజున కింటిలో ప్రహ్లాదుడనే కొడుకుపుట్టాడు. ప్రహ్లాదుని పుట్టుక నుంచి విష్ణుభక్తి పట్టుబడింది కుమారుడంతటి పెద్దవాడయ్యాక తండ్రి "వైకుంఠ మనకు పగవాడు వాని నామస్మరణం చేయవలదు'అని చెప్పాడు. కాని ప్రహ్లాదుడు తండ్రిమాట వినలేదు తండ్రి కుమారుని బెదిరించాడు. చివరకు చంప ప్రయత్నించాడు కాని ఫలితం లేకపోయింది ప్రాణం విసిగిపోయి నీ హరి ఎక్క-

ఉన్నాడో చూపుమని హిరణ్యకశిపుడు గద్దించాడు ప్రహ్లాదుడందుకు "హరిలేని చోటేలేదు అంతటా యున్నా'డని బదులు చెప్పాడు మరింత కోపం చెందిన హిరణ్యకశిపుడు "ఐతే ఈ స్తంభంలో చూపు'మని గదతో కొట్టాడు స్తంభం పెళ పెళారావం చేస్తూ పడిపోయింది స్తంభంనుండి శ్రీహరి నరసింహ రూపంలో బయటకు వచ్చి రాక్షసేంద్రుని సంహరించాడు

అట్లు హిరణ్యకశిపుని వధించిన నరసింహమూర్తిని ప్రహ్లాదుడుగా కీర్తించిన ప్రహ్లాదుడే ఈ సింహాచలములోని స్వామిని ప్రతిష్ఠ చేసినట్లు స్థలపురాణము చెప్పుచున్నది ప్రతి వైశాఖ శుద్ధ తదియనాడు సింహాచల నరసింహమూర్తి నిజరూపమును ప్రదర్శించుచుండునని జనప్రతీతి ఉంది. ఆనాటి చందన స్వామి రథోత్సవములు వైభవముగా జరుగుచున్నవి యాత్రికులు నిత్యము వచ్చుచున్నారు స్వామి పూజాదులు సేయు అర్చకులలో వైష్ణవులు స్మార్తులను ఇరువురును ఉన్నారు.

ఇంకొక విశేషమేమనగా - ఈ విశాఖపట్టణమునకు దక్షిణముగా పద్మనాభ మను క్షేత్రమున్నది. ప్రఖ్యాతమగు శ్రీనివాసాచార్యుల మూర్తి ఆకాశరాజు కుమార్తెయగు పద్మావతీదేవి వ్యామోహముతో వేంకటేశ్వరుడు వచ్చినప్పుడొకసారి యాత్రికుడై మహర్షియునకు పాలు సమర్పించిన ఘటనేనని పురాణములు చెప్పుచున్నవి అచటి దేవాలయము చాల చిన్నదైనను మహిమలో ఉత్కృష్టము. పర్వతమునకు దిగువ స్వామి పుష్కరిణికి సమీపము నందున్న కొండలోనే వెంకటేశ్వరస్వామికి నిత్య నైవేద్యాది భోగములు జరుగుచున్నవి దాని క్రిందనున్న దేవాలయమునకు నిత్య భోగములకు లోపము లేదు నరసింహాద్రి సాలిగ్రామము ఉత్తమమై యున్నది

మరికొంత దూరమున పిఠాపురమున్నది అచటి ప్రఖ్యాతి వైభవము కుక్కుటేశ్వరుడు కోటిమారాంకము నందుండెడి ఈ స్వామిని కుక్కుటేశ్వరుడని పిలుచుచున్నారు పైనున్న పాత్రలోని జలమభిషేక బిందువులుగా దేవునిపైబడునట్లు చే

రాజ రాజ కుమారుడు సారంగధరుడు రాజరాజుగారి చిన్న భార్య చిత్రాంగి ఒకానొక కారణమున చిత్రాంగి తన సవతి కుమారుడయిన సారంగధరుని మీద కృత్రిమ నేరారోపణ చేయగా రాజు నిజము తెలిసికొనలేక కుమారుని కాళ్ళు చేతులు నరికించిన చరిత్ర లోకవిదితమై యున్నది నేటికిని రాజమండ్రికి ఊరి వెలుపల సారంగధర మిట్టయను నొక ప్రదేశము కలదు

అయితే రాజరాజుల వారి మంత్రి విమలాదిత్య విష్ణువర్ధనుడు విజయ యాత్ర గావించుకొని తిరిగి వచ్చుచు పెనుగొండ పట్టణమునకు విచ్చేసిరి. వైశ్య కుల పెద్దలయిన కుసుమ గుప్తాదులు వారికి స్వాగతమిచ్చారు ఆ సమయమున విష్ణువర్ధనుడు కుసుమగుప్తగారి కుమార్తె వాసవిని గాంచి ప్రేమించి వివాహమాడ నిశ్చయించుకున్నాడు, కాని కుసుమ గుప్తాదులు వైశ్యులు - రాజు క్షత్రియుడు నైనందున నేమి-మరియొక్క యితర కారణములచేనేమి ప్రముఖులతో వియ్యమొందు నమ్మతించలేదు ఆ కారణమున విష్ణువర్ధనుడు కోపోద్దీపిత మానసుడై వారిని బంధింప బయలుదేరి రాజమండ్రినుండి పెనుగొండకు వచ్చునంతలో వైశ్య ప్రముఖులు దంపతులును-వాసవాంబయు నగ్నికుండములలో ప్రవేశించారు ఆ వార్త విని విష్ణువర్ధనుడు తల పగిలి మరణించాడు తరవాత వాసవి వైశ్యులకు కుల దేవతయై పెనుగొండయందు ఆ వాసవీ కన్యకాపరమేశ్వరియను పేరున వెలసింది అమెకు నిత్యదీపధూప నైవేద్యాది వైభవములు మహోన్నతముగా సాగుచూ జరుగు చున్నవని వివరించిన సదానందయోగి మరుదినమున ప్రయాణం సాగించి పోయి భద్రాచలంలో మజిలీ చేశాడు

భద్రాచల క్షేత్ర మజిలీ

నాయనలారా! శ్రీరామక్షేత్రము లన్నిటిలో భద్రాచలము మిగుల పేరు గాంచింది చైత్ర శుద్ధ పాడ్యమి మొదలు నవమి వరకు ఇచ్చట వైభవములు. నవమినాడు సీతారామ కల్యాణ మహోత్సవములు వైభవముగా జరుగుచున్నవి.

[illegible] వారి దేశమును నుంచియు ప్రజలు ఎందరో వందలుగా వస్తున్నారు యాత్రా స్థలము

కంచర్ల గోపన్న యను నియోగి బ్రాహ్మణుడు పూర్వ మీ భద్రాచలము [illegible] యను పేరొందినంది శ్రీరామభక్తుడు గోపన్నగారి భక్తిపట్ల [illegible] రాముడు దానధర్మములు [illegible] బ్రాహ్మణ [illegible] నే [illegible] కోల్పోయింది గోపన్న నిపుడందరు రామదాసని [illegible]

ఆ కాలంలో గోల్కొండ నేలుచున్న తానీషాయొద్ద మంత్రులుగానున్న [illegible] మాదన్నలు రామదాసుగారికి మేనమామలు వారిద్దరు ప్రభువులకు చెప్పి [illegible] భద్రాచలం తహశీల్దార్ గ ని యిప్పించారు గోపన్న మరల ధనమంతయు [illegible] బ్రాహ్మణ సంతర్పణలు ముమ్మరంగా చేస్తున్నాడు. రామభక్తి నానాటికి [illegible]ంది

అప్పటికి భద్రాచలము నందున్న పురాతన దేవాలయం పూర్తిగా శిథిలమై [illegible] రామచంద్ర ప్రభువులకాలయం లేకపోవడమా అన్న చింత వానిలో [illegible] వెంటనే పనివారల నియమించి కోదండరామాలయమును మనోహరముగా నిర్మాణం చేయించాడు. చుట్టూ ప్రాకారం నిర్మించాడు సీతమ్మ వారికి [illegible] గూడ మణిహారములు, రత్నకిరీటములు మొదలయిన [illegible] సీతారామ కల్యాణాది ఉత్సవము నిర్వహించటలో, [illegible] వైభవముగ చేయుచున్నాడు ధనమంతయు వ్యయమయిపోయింది. ప్రభుత్వం వారికి చెల్లింపవలసిన రాబడి [illegible] ప్రభుత్వం మూడు లక్షల రూపాయలు [illegible]

రామప్రభువు సహకరించిన నేలమట్టింప రామదాసును రావించిన తానీషా [illegible] చెరసాల యందుంచారు తానీషా తరవాత గోల్కొండ [illegible] అంతరించిపోయింది నేటికీ హైద్రాబాదుకు సమీపమునందున్న

గోల్కొండ కొండమీద ఖిల్లాయను పేరున నాటి మొగలాయి కుబీ ఆజులనాటి కోట మనకు కన్పట్టుచున్నది కొన్ని కట్టడములు శిథిలములైనను మిగిలిన యీ కోట బృహత్తములను చూచిన వారానందింపక యుండజాలరు "నాడు గోపన్న బంధించ బడిన చెరసాల యున్నదిచటనే"యని గుర్తింపదగిన యవశేషము లీనాటికిన్ని కలవు

రామదాసుగారిచే నిర్మింపబడిన రామాలయ ప్రాకారమంత రమణీయమైనది. స్వాములవారికి చేయించిన వాహనములు, అలంకార భూషణములు నేటికిని దేవాలయాధికారుల స్వాధీనము నందున్నవి రాజమహేంద్రవరము వారిచటకు వచ్చుటకు నదీ ప్రవాహమున జలయానముల సౌకర్యమున్నదని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణం సాగించి పోయి విజయపురి యని చెప్పబడు చున్న ఇంద్రకీలాద్రి దగ్గర మజిలీ చేశాడు

విజయవాడ క్షేత్ర మజిలీ

నాయనలారా! రాజమహేంద్రినుండి బయలుదేరిన మనం కొవ్వూరు యొద్ద గోదావరిని దాటి నిడదవోలు, ఏలూరు, కొండపల్లి నగరముల మీదుగా ఈ విజయపురిని చేరుకొంటిమి ఈ నగరమును మాధవవర్మ యను ధర్మ ప్రభువుచే పాలింపబడినట్లు, నాడీ పట్టణమునకు కనకపురి యను పేరు ఇచ్చినట్లును శాసనముల వలన తెలియుచున్నది.

సహ్యాద్రి యందుద్భవించినదనియు, బృహస్పతి కన్యారాశి యందున్నప్పుడు పుష్కరిణి యగుచున్నదియు జీవనదియునైన కృష్ణవేణి ఈ నగరమునంటి యిచట ఇంద్రకీలాద్రిని రెండు భాగములుగా విడదీసికొని ప్రవహించుచున్నది పూర్వం దుర్గాసురుడు మొదలయిన దుష్టదానవులను సంహరించిన ఆదిశక్తి యీ ఇంద్రకీలాద్రిమీద కనకదుర్గాదేవియై వేంచేసి యున్నది ఆ స్థలము కనకదుర్గ

మల్లేశ్వర క్షేత్ర మనుచున్నారట మహిషాసురుని వధించినందుకు నీమెను మహిషాసుర మర్దనియనియు నామాంతరము కొండమీదికి చక్కని సోపానములున్నవి ఆలయ మెంపున భక్తులున్నారు నిత్యము దేవిని దర్శింప యాత్రికులు వచ్చుచున్నారు

ఈ కొండమీదనే శ్రీ భ్రాంతిగాంచిన భ్రమరాంబా సమేత విజయేశ్వర స్వామి దేవాలయము పురాతనమై వున్నది నాడు కొన్ని మైళ్ళ వైశాల్యమున నున్న ఈ దేవళ ప్రాకారమిప్పుడు పూర్తిగా హరించిపోయింది విజయేశ్వరస్వామి సన్నిధిలో వీరభద్ర, సుబ్రహ్మణ్యేశ్వర, నందీశ్వర, విఘ్నేశ్వర ప్రతిష్ఠలును చేయబడి వున్నవి అందొక వేయి స్తంభముల మండపంబున్నది మహాశివరాత్రి నాడు వైభవోపేతంబుగ రథోత్సవములు జరుగుచున్నవి

అదిగాక ద్వాపర యుగమున పాండవ మధ్యముడైన యర్జునుండు తప మాచరించి శంకరునివలన పాశుపతాస్త్రము పొందినదియు నీ ఇంద్రకీలాద్రిమీదనేనని పురాణములు చాటి చెప్పుచున్నవి. కృష్ణానది కొత్తప్రక్క యీ ఇంద్రకీలాద్రియు, రెండవప్రక్క సీతానగరం కొండయు గలవు సీతానగరం కొండమీద ప్రసిద్ధమైన గొప్ప సీతారామ దేవాలయమున్నది ఈ స్వామికి వైభవములు జరుగుచున్నవి. కొండకింది దేవాలయావరణమునందు వివాహాది శుభ కార్యములు చేసుకొనుచున్నారు. అచ్చటనొక చిన్న పల్లెపల్లె ఇండ్లు అంగళ్ళుగాక ప్రయాణ సౌకర్యములు నేర్పడినవి. చాక్షుష మన్వంతరమున బ్రహ్మదేవుడు యజ్ఞము సేయుచుండగా సరస్వతీదేవి యేదియో లోపము జరిగినదని యాగ్రహించి క్రతువు చూడవచ్చిన దేవతలను, మునులనుగూడ "మీరందరు నదులై పొం"డని శపించెనట ఆ కారణమున మహా విష్ణువే కృష్ణానదిగాను-శివుడు వేణి నదిగాను-బ్రహ్మ కకుద్వతీనదిగాను రూపము లను ధరించి సహ్యాద్రినుండి ధారాళమై ప్రవహించుచుండ మిగిలిన మునీంద్రులు నారాయణి, కాళిక, తులాస, నీవ, ముచికుంద, మహావైష్ణవి, భద్ర, విశాలాద్రి నామములతో ఉపనదులుగా కృష్ణవేణియందె కలసినట్లు నదీ పురాణములు తెలుపు చున్నవి

మంగళక్షేత్రమైన కృష్ణానది తీరమున ఇంద్రతీర్థము, శివత్రిశూలతీర్థము, శంఖతీర్థము, ఋషితీర్థము, సోమేశ్వరతీర్థము, బ్రహ్మతీర్థము, నృసింహతీర్థము, ఫల్గుణతీర్థము, ముక్తితీర్థములెన్నియో యున్నవి విజయపురి పట్టణమునిండెన్నియో సత్రములు-మఠములు- దేవదేవాలయములను ప్రసిద్ధిచెందినవి గొప్ప వ్యాపార కేంద్రము ప్రయాణ సౌకర్యమున ఇది పెద్ద రహదారిస్థానము నగరమును చుట్టు కొని పెక్కు గ్రామములున్నవని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణము సాగించిపోయి కృష్ణనుదాటి మంగళగిరినృసింహస్వామినిదర్శించుకొని గుంటూరు, చిలకలూరిపేట. ఒంగోలుమీదుగ పయనించి శింగరాయకొండలో మజిలి చేశాడు

శింగరాయకొండ క్షేత్ర మజిలీ

సోదరులారా! పూర్వము లంకాపతియైన రావణబ్రహ్మ యేలుబడిలోనే ఈ యాంధ్రదేశ ముండెడిది రావణుండిక్కడ తన బంధువులు - అనుచరులైన రాక్షసులను పాలకులుగా నియమించాడు రామాయణకాలంనాటికి ఖరదూషణాదు లిచట పెత్తనపుదారులై యున్నారు ఈరాతనుండి దేశమంతయును నాడు ఖర దూషణులనువారే పాలించిరనియు, ఇప్పటికిని ఓడమరనున్న సేనంపాలెమనబడు చోటున వారి సేన నాయకుండు కాపురముండెననియు చెప్పబడుచున్నది దానికి చేరువలోనున్న ముచ్చెరు ననునదికి సీతాదేవి రుతుమతియైన నాల్గవనాడు స్నాన మాడినప్పుడా నదిచే నేర్పడినదనియు జనవదంతికలదు ఆ కాలమునందిచట ప్రత్య ర్థించిన రామలక్ష్మణులు ఖరదూషణుల వధించినారనియు రామాయణము తెలుపు చున్నది

సింగరాయకొండ మీద నాడు శ్రీరామునిచే ప్రతిష్ఠ చేయబడిన నరసింహ మూర్తి యున్నది దాని కించుక దక్షిణమున ఇందిరా మందిరములున్న దేవాలయ గోపుర మేడంతస్తులతో నిర్మింపబడినది కోవెల వెనుక భాగము సందౌర భవనాశని

[illegible] ఉన్నది అచట గుహయు గుహయందొక యక్షు విగ్రహము
[illegible] శ్రీరామచంద్ర విగ్రహమును వలెను. ఈ గుహ
[illegible] ఒప్పముగా నున్న వేసగిలియుండ
[illegible] పరకు నున్నదని ప్రసిద్ధి వినబడు చున్నది. ఈ గుహ
[illegible] నరసింహాకృతి కుర్చొని యున్నది. నాటి పరాసుయ
[illegible] వారు.

[illegible] క్రోసు దూరమున ఒకాటి సోటను కొండపోవుచున్నది.
[illegible] క్రోసు క్రోసున్నర వైశాల్యమున సమత
[illegible] యున్నది వాటి పరాసు రాజధాని యదియేనట నరసింహస్వామి [illegible]
[illegible] తెలుగురాపని [illegible]
[illegible] ప్రతిష్ఠగావించినట్లు [illegible]
[illegible]

[illegible] ప్రవాహము పెన్నానదియు [illegible]
[illegible] పినాకిని. చెన్నవాడ యందు కామాక్షి
[illegible] స్వామి [illegible] వెయ్యేర్లు [illegible]
[illegible] సంగమేశ్వరాలయ మున్నది. [illegible]
[illegible] మొనరించినపుడు పినాకిని నదికి [illegible]
[illegible] స్వామిని - చెన్నవాడ కామాక్షి మల్లి [illegible]
[illegible] సింహస్వామిని, నెల్లూరు మూలస్థానేశ్వర స్వాములనుగూడ
[illegible] విహరించిన సదానందయోగి [illegible]
[illegible] శ్రీకాళహస్తిలో మజిలీ చేశాడు

శ్రీ కాళహస్తి క్షేత్ర మజిలీ

నాయనలారా! శ్రీకాళహస్తిని కైలాసము - దక్షిణ కైలాసము - శ్రీపురము - విష్ణుపురము - మండలేశ్వర మనియు పిలుచుచుందురు శ్రీకాళహస్తీశ్వరస్వామి మహాత్మ్యము గ్రంథములలో వర్ణించబడినది. కొండమీద దేవాలయ ప్రాకార గోపురము ప్రఖ్యాతి గాంచినది. ఈ స్వామిని వాయులింగమందురు. అది స్వయంభువు. పర్వతం నంటుకొని మహా ప్రభావముగల సువర్ణముఖినది ప్రవహించు చున్నది.

స్వామి సన్నిధిలో శ్రీహరి దేవేరియైన జ్ఞాన ప్రసూనాంబయు ఉగ్రసన్నిధానమున వెలసి యున్నది. ఈ క్షేత్రము నందెన్నియో పుణ్యతీర్థములు విష్ణు ఆలయములు, దేవతామూర్తులు, వానికిగల ఇతిహాసములు గలవు. కాళహస్తీశ్వరుని సేవించి ధన్యులైన వారెందరో ఉన్నారు.

పూర్వకాలమున లింగము గుడియందుగాక బహిరంగమున నున్నందువలన సాలీడు స్వామియందు భక్తికలిగి యెండ తగులరాదని తలంచి నిరంతరము సన్నని చెట్టుగొమ్మలనాధారము చేసికొని తన నూలుపోగులతో పందిరల్లినది. ఆ పరమేశ్వరుడు దాని సేవకానందించి మోక్షమిచ్చినాడు. అట్లనే మరికొంత కాలమునకు ఒక పాము నాగలోకమునుండి మణులను తెచ్చి సమర్పించుచుండెడిదనియు ఒక ఏనుగు ప్రతిదినము తొండముతో జలము తెచ్చి లింగము నభిషేకించు చుండెడి దనియు, సాలీడు, పాము, ఏనుగులకు ప్రసన్నుండయ్యెననియు పురాణములు తెలుపుచున్నవి. ఆ మువ్వురివలననే ఈ దేవుడు శ్రీ కాళహస్తీశ్వరుడని పేరుగల వాడయ్యాడు. 'శ్రీ' యనగా సాలెపురుగు - 'కాళ' మనగా సర్పము - 'హస్తి' యనగా ఏనుగు కావున నిది శ్రీ కాళహస్తీశ్వర క్షేత్రమయింది

మహాభక్త కన్నప్ప చరిత్రయు కొనియాడదగినది తిన్నడొక బోయవాని కుమారుడు. ప్రథమముగ నీ లింగమును చూచినప్పుడే వాని మూఢభక్తి ఉప్పొంగింది "ఏం స్వామీ! ఈ యడవిలో ఒంటరిగ నుంటివేమి? నీయందెవరును లేరా! పోని అన్నమైనను తింటివా? అయ్యో! మాటలాడకుంటివేమి? ఆకలివేయుచున్నదా!"

అని అడవిలోనికిపోయి ఉప్పుమాంసము వెంట్రుక ముడుచుకొని తినుచున్నాడు. ఆయన
వెంటనే సమాధానం రాసుకొని "నీవు తినేదానా నేనూ పీపీ తిను" అని పట్టుకొన్న
వాడ్ని చూచి పరమేశ్వరుడంతట వాని భక్తి పరీక్షించ నెంచి చిటికెనుకొనుచే యొక
కంటివెంట నీరు కారుచున్నట్లు కనబడేలాగా చేశాడు. అది చూచిన తిన్నడు వాని
పైన 'నీ కన్ను దెబ్బతగిలినదా! నాతోమాట చెప్పవే,' అంటూ అని చెప్పుచున్న
వాడంతలో ఒక అంబుగ్రుడ్డు పెకిలించి యా నీరు కారుచున్న కంటిమీద నుంచెనుగనుక
నీరు కారుటను నిలిచిపోయి రెండవకంట నీరుకారి మొదలయింది. తిన్నడప్పు తన
కాలిపై గ్రుడ్డుగా పెట్టునని చెప్పి మరల బాణముతో ఆ రెండవగ్రుడ్డు పెక
లించబోవు సంతలో శ్రీకాళహస్తీశ్వరుడు నిజరూపమున ప్రత్యక్షమై "తిన్నా!
నాకన్నులు' అని వానిచేతి పట్టుకొని వారించి ముక్తి ప్రసాదించాడు.

అప్పటి నుండి తిన్నడు కైలాసము సిద్ధించింది. ఈనాడు క్షేత్రమందున్న శ్రీకాళహస్తి
శ్వరస్వామి మహిమను చెప్పగా చెప్పినను తరిగేదికాదని వివరించిన సాధువు ఆ శ్రీకాళహస్తి
నుండి ప్రయాణము సాగించబోయి తిరుపతిలో మజిలీ చేశాడు.

తిరుపతి క్షేత్ర మజిలీ

నాయనలారా! తిరుపతి వెంకన్న పేరు తెలియనివారుండరు. ఆ స్వామి
కొండకు వానికివచ్చే ఆదాయం అంతా క్షేత్రమునందె ఖర్చు చేయుట. స్వామి
నాధులు దేవునిసొమ్ము వెచ్చించి ధర్మసత్రములు మొదలైనవానిని నిర్మించి
మంచి పనులను నడుపుచున్నారు. వేద విద్యల గ్రంథాలు ముద్రించి
ప్రచారము విరివిగా చేయుచున్నారు. యాత్రికుల వేసవియందు
దప్పికను తీర్చుచున్నారు. ఉచిత భోజనములను పెట్టుచున్నారు. సర్వ
విధముల క్షేత్రాభివృద్ధికి తోడ్పడుచున్నారు.

దిగువ తిరుపతినుండి ఎగువ తిరుపతి దేవాలయమునకు, ప్రత్యేక
ఘాటు రోడ్డును నిర్మించియున్నారు. కావలసిన భోజన హోటలులు, వసతి

మండపములు, గ్రంథాలయములు, బహువిచిత్ర ప్రదర్శనశాలలు, వైద్యనిలయములు
అంగడులు లోపల తిరుపతియందెక్కువగా నున్నవి. అన్నివైపులనుండి ఘాటు రో-
డ్డుపైని బస్సులేగాక కొన్ని రైలు పనసలున్నవి.

కొండపైనాలయ గోపురంబులకు బంగారు పని చెప్పబడెను స్వామివా
రి ద్వారపాలకుల విలువైనట్టి సామ్రాజ్యమువలె ధర్మదర్శనమునకై ప్రజలు
క్యూలో దారులుదీరి గంటల తరబడి నిలుచుందురు మ్రొక్కుబడులు చెల్లించుటకు
వైభవములు చేయించుటకు కమిటీవారు నిర్ణయించిన రుసుములు చెల్లింపవలె
యును. అధికారులు నిర్ణయించిన రొక్కములిచ్చి స్వామిసన్నిధిలో వివాహములు
చేసికొనువారినందరను వరుసగా కూర్చుండబెట్టి దేవాలయమువారే వారి ఫొటోగ్రాఫు-
పురోహితులతో కళ్యాణములను జరిపించుచున్నారు

పదునారవ శతాబ్దమున నాంధ్రదేశమందలి కళ్యాణపురమునకు చెందిన
ధర్మప్రాణుండను పేరు కలిగిన విశ్వకర్మ బ్రాహ్మణుడు కంచుపాత్రలను విక్రయిం
తన పరివారముతో కాంచీనగరమునకు బోవుచు నొకనాటి రేయి శేషాచలమునకు
దగ్గరలో పయనించినట్లును, వారి స్వప్నమునందొక దివ్యపురుషుండు కనిపించి
"ఆచార్యా! మీకు సమీపమునందే యున్న సుబ్రహ్మణ్యేశ్వరాలయమందలి యంత్ర
ములు నేడు ధనాకర్షణ ఆకారరక్షణమును కోల్పోయి యున్నందున నీవు వానిని
సంస్కరించి పునఃప్రతిష్ఠలు చేయు"మని చెప్పినట్లును, మరు దినంబున ధర్మప్రా-
ణిల్లి బ్రహ్మ స్నానసంధ్యాది క్రియలు నెరవేర్చికొనిన తరువాత వేద మంత్రము
లను పఠించుచు పురాతన యంత్రములను వెలికి దీసి నూతన యంత్రముల నమ
ర్చిన నాటినుండియే క్షేత్రమిట్లభివృద్ధి పొందునట్లు నొక ప్రబంధ ప్రమాణమున్నది

బాలానంద బొమ్మల

శ్రీ రామేశ్వర మహత్తుల కథలు



కాంచీపుర క్షేత్ర మజిలీ

నాయనలారా! ఈ కాంచీపుర మాహాత్మ్యమును గురించి యెంత చెప్పినను తరుగదు. అయినను చేతనైనంత వరకు మీకెరిగించెదను ఇందున్న దేవతలందరిలో ఏకామ్రేశ్వరుడు ముఖ్యదైవము కృతయుగంబున పార్వతీపరమేశ్వరుడు ముఖ్య దైవము. కృతయుగంబున పార్వతీ పరమేశ్వరు లిందువిలాసముగ సంచరించిన సమయము - ఒకానొక సమయంబున గౌరీదేవి సరదాగా శంకరుని రెండు కన్నులు చేతులతో మూసింది. శివుడంతట "పార్వతీ! నీవు నాతో పరిహాసము లాడ దగినదానివే కాని కొంచమైనను యోచింపలేక పొరపాటు చేశావుగద!

నా నేత్రములు రెండును సూర్యచంద్రు స్వరూపములని నీకును తెలియును నా కనుల మూసినంత కాలమీ ప్రపంచమున వెలుగులేక గాఢాంధకారమావరించింది ఇది దేవమానమున చూచిన స్వల్పకాలమైనను మానవకాల ప్రమాణమున యుగములు గడిచిపోయినవి. సూర్యచంద్రుల వెలుగులేక ఎందరో నిత్యాహార పానాదులకు అలమటించిరి. పాపము నీకు సంక్రమించింది సుమా!'' అన్నాడు

పార్వతి కప్పుడు నిజం తెలిసింది తనకు చుట్టుకొనిన పాపమును పోగొట్టుకొనుట కీశ్వరుడు తెలిపిన ఉపాయంబున నీ కాంచీ క్షేత్రమునకు వచ్చి యొక మామిడి చెట్టుక్రింద చాలాకాలం తపసు చేసింది ప్రియురాలేమి చేయుచున్నదో చూడ వలయునని పరమేశ్వరుడిచటకు మారు రూపమున వచ్చినందున చోరేశ్వరుడని చెప్పబడుచున్నాడు. తరువాత శంకరుడామెను లాలించి గాఢాలింగనము చేసికొని యుండే ప్రతిమగా నిలిచిపోయెనట వారు మామిడి చెట్టుక్రింద నున్నందున నీ

స్వామికి పక్షీశ్వరుడని పేరు వచ్చింది. ఆ ప్రాంగణములో మామిడిచెట్టు చాలా కాలము నాటిదని చెప్పుచున్నారు.

పక్షీశ్వరాలయమునకు ఆగ్నేయముగా కొలది దూరములో కామాక్షి దేవాలయమున్నది. ఆలయమునకు నాలుగు గోపురములు. దేవీ ముఖము గంభీరముగా నున్నది. గర్భాలయమునకు చేరువలో శ్రీ శంకరాచార్యుల వారు నెలకొల్పిన శ్రీ చక్రమునకు ప్రతిదినము పూజలు జరుగుచున్నవి. కామాక్షి దేవాలయమునకు దగ్గర నున్న తీర్థమునందు ప్రజలెక్కువగా స్నానములు చేయుచుందురు.

ఇంకొక విశేషమనగ - లక్ష్మీ పార్వతీ దేవతలు ఒకప్పుడు లక్ష్మీ పార్వతీ దేవతలు 'నా పెనిమిటి యెక్కువనగ - నా పెనిమిటి యెక్కువ' అని వాదులాడగా, వారికిద్దరకు తీర్పు చెప్ప నియమితురాలైన సరస్వతీదేవి "హరి హరులలో యెవ రింతకు ముందెన్నడును విని యుండని క్రొత్త కథ చెప్పుదురో వారధికు"లని నియమింపగా వార లిద్దరు సరేనని యొప్పుకున్నారు. కథ చెప్పుటకు తగిన స్థలము కూడ నిర్ణయింపబడింది. ఎవరి యిండ్లకు వారు వెళ్ళిపోయారు.

లక్ష్మీదేవి పట్టుదలగల మహావిష్ణువు శంకరుని సన్నిధియందున్నట్టి సంగమేయుండను పరిచారకుని రహస్యముగా పిలిచి, "నీవు పార్వతికి శివుడు చెప్పెడి కథలను చాటుననుండి విని వెనువెంటనే వచ్చి ఇందిరకు చెప్పవలయు"నని మొగమాట పెట్టినందున నాతడట్లు చేయబూనాడు.

ప్రతిదినము శంకరుడు గౌరికొక కథ చెప్పుటయు - దానిని పార్వతి వేదికమీద సగము కథ చెప్పినంతలో లక్ష్మి యందుకొని "ఓస్! ఇది విన్నదే!" అని మిగిలిన కథనంతయు పూర్తిచేయుటయు గాగ ముప్పదిరెండు దినములు గడచినవి. పార్వతి ప్రయత్నములు ఫలించుటలేదు. శంకరుడు దివ్యదృష్టితో గాంచి సంగమేయుని నాడు కైలాసమున నుండనీయక దూరముగా పంపివేసి పార్వతి కింకొక క్రొత్తకథ చెప్పాడు. ఆ దినమున సంగమేయుని సాయము లేకపోయిన యిందిర పందెము సందోడిపోక తప్పలేదు.

బోట్లాయని తనునింతకాలము వంచించిన నారాయణుని [illegible] మాట "మీరు మానవులై భూలోకమున బుట్టుడ"ని శపించెను. [illegible] యుగమున పాండ్య భగవానుడై యవతరించి భారత భాగవత పురాణములను [illegible] చాడు. నాటి యుత్పత్తి తెండు కథలు బృహత్కథామంజరి యను పేరున [illegible] చెప్పబడి [illegible] సంచరించిన లక్ష్మీదేవియు ఆమె [illegible] నుత్పత్తియగాధ పార్వతి శివునకు చెప్పినట్లు [illegible] రాలు' యని చెప్పబడుచున్నది

నాయనలారా! ఆ కాంచీపురమునందలి [illegible] కామాక్షీ దేవాలయమునున్నది. ఆ యమ్మవారి పాదముల క్రింద [illegible] అవి ధర్మపాలుని కుమారులు [illegible] కామాక్షి [illegible] సుప్రసేన, వీరసేన, [illegible] వారని [illegible] తెలియు

ధర్మపాల చరిత్రము

మాళవదేశమందలి విశాలాపురమున ధర్మపాలుడను పేరుగల [illegible] బ్రాహ్మణుడున్నాడు. వానికి నలుగురు కుమారులు [illegible] వారు ప్రతి శుక్రవారము కామాక్షీ దేవి పూజచేయు దీక్షగలవారు. వారు వేద వేదాంగములు చదివిన పండితులు [illegible] గొప్ప [illegible] నిర్మించి బంగారముతో సమానముగ [illegible] వారొక నటుకలంకున వ్యాపారమునకై కాంచీపురము పోవుట తటస్థించెను

కాంచీపురము నేలు రాజుగారి కుమారి తో [illegible] మంత్రి [illegible] ధర్మపాలుని యింటిలోని కంచుదర్పణముల రెండింటిని కొని వాని మూల్యము [illegible]

నిరాకరించాడు రాజును మంత్రి చేసిన దుర్బోధలాలకించి శిల్పకుమారులను పరా భవించినందున యువకులకు భయంకరమైన యుద్ధం జరిగింది. ఆ ఘోరాటంలో కామాక్షిదేవి యనుగ్రహం కలిగిన శిల్పి బ్రాహ్మణులే రాజు సైన్యములను ఓడింప గలిగారు. చోళాంగునికి విస్మితమయింది. విస్మయంతో పాటు చింతకూడా ఎక్కు వయింది

మంత్రి కపటం పన్ని అతి వినయంచూపి క్షమాపణలుగోరి "రాజుగారు మిమ్ము సత్కరింప పిలుచుచున్నా"రని నమ్మించి శిల్పకుమారులను ముప్పదను రాజభవనంలోనికి గొనిపోయిన తరువాత వారిని పల్లకులలోను దీసిన గోతులలో పూడ్చిపెట్టి తలలు నరికించారు ఆ శిరములు నేలమీద పడక ఎగిరిపోయి తిరిగిన మార్గమున తిరుగాడుచు మంత్రిగారిని పిలిచినై, ఆ భయంకర దృశ్యము చూచిన ధర్మపాలుడు కామాక్షి దేవాలయమునకుపోయి యిదియేమి యన్యాయములల్లి!" అని వాపోయాడు కామాక్షిదేవి కోపంతో చూచినంతనే మంటలుపుట్టి నగరమంతా కాల్చివేయు పరిస్థితి సంభవించింది చోళాంగ మహారాజు తన పరివారంతో సహా వచ్చి ధర్మపాలుని పాదాలమీద బడ్డాడు

ధర్మపాలుని ప్రార్థన మన్నించిన కామాక్షీదేవి మంటలు చల్లారచేసింది. ఆమె తెప్పించిన ఎక్కములోనికి ముప్పది నాలుగు తలలు వచ్చి నిలచినై రాజకోటలో నరికి వేయబడిన శిల్పకుమారులకు దేవి సంకల్పమున తలలువచ్చి వారు లేచి వచ్చారు. పళ్ళెరమందున్న తలలు దేవి పాదములక్రింద వెలసినై నేటికిని యీ యమ్మవారి పాదములక్రింద మనకా మూడుతలలు స్పష్టాంతరముగా కనబడుచున్నది

ఆ మూడు తలలు పాదముల క్రింద నున్న కామాక్షిదేవి చాలాచోట్ల మహా మాయాదేవిగా వేంచేసి యున్నది మహామహిమల మహమ్మాయి దేవా లయము లెక్కువగా తెలంగాణాను చెందిన ఖోరంపాడు, మంగళపల్లి, పెద్దకోట్ల

పల్లి, సిద్ధిపేట మొదలైన గ్రామాలలో వెలసియున్నవి నెల్లూరు మండలానికి చెందిన కలువాయి నందున యాదమ్మ విగ్రహమునకు పాదముల క్రింద నీ మూడు తలలు కనబడుచున్నవని చెప్పుకొంటారు

పాఠకులారా! పూర్వమొకప్పుడు లక్ష్మీదేవి యీ బ్రహ్మాండమునందంతకు నేనే ముఖ్యమైనదానను, సరస్వతియు నేనే ముఖ్యమైనదానినని వాదులాడింది. ఆ విషయం తెలిసిన బ్రహ్మదేవుడు సరస్వతిని మందలించి నీవెంతటు దానవైనను లక్ష్మి ధనసంపదలు, ఐశ్వర్యము, శ్రీమంతులను యాచింపవలసినవారే" అని పలికినందున సరస్వతి భర్తమీదను అలిగి నదియందు కలసిపోయింది భార్య తన చెంత లేనందున బ్రహ్మదేవుని మనసు విచలమైయుండగా ఆకాశవాణి "విధాతా నీవు సత్య ప్రతిక్షేత్రమును కాంచీపురమందు వేయి అశ్వమేధయాగములు చేసినచో నీకు చిత్తచాంచల్యము తీరగలదని హితబోధ చేసింది

పట్టుదలతో అంతసింప కాంచీపురమునందే యజ్ఞంచేయ ప్రారంభించాడు ఆ యజ్ఞానికి సప్తలోకములందలి మునులు దేవతలంతా వచ్చారు వశిష్ఠ మహామునిని బ్రహ్మ ముఖ్యుడై సరస్వతిని భర్తృగృహకు రమ్మని పిలిచాడు కాని ఆమె నిరాకరించింది అంత పరమేష్ఠి బ్రహ్మదేవుని పుత్రికయైన సావిత్రిని ధర్మపత్నిగా స్వీకరించి - ఆమెను తన వెంటనుంచుకొని యజ్ఞంచేయ మొదలుపెట్టాడు

ఆ యజ్ఞ సమయంలో దేవతలకు జరుగుచున్న మర్యాదలు తనకు జరుగుటలేదని గొడవలు పెంచుకొన్న రాక్షసులు వెడలిపోయిన తరువాత సరస్వతిని ప్రసన్నురాలిని చేసికొని 'అమ్మా! నీ వెనిమిటి నీవుగాక యింకొక స్త్రీని నీ స్థానము నందుకొని సభనమునందు ఊరేగించుచున్నాడే' అని యాగాసనముపై వారు మమ్ము సభనుంచి లేచిపోండని ప్రేరేపించారు. "ఇంత యన్యాయమెందైన నున్నదా, జన

ఈ సమయంబున చేతగాని వానివలె ఊరకుండగా ఉండియుండవలెనని గోవిందుడు నిశ్చ-
యించి' అని చెప్పుటచే మేము వచ్చినారమని దాదులు చెప్పారు

చెప్పుడు మాటలాలకించిన సరస్వతిని బ్రహ్మద్రి మీదికెక్కి అప్పుడు నుండి
వేదాంతమును భయంకర ఘోష చేయుచు యజ్ఞశాల చెంతకు ఉరుగుతు వచ్చుచున్నం
దున వారిలు చేతు వారలు పారిపోయారు నారాయణమూర్తి సూత్రం వైపు క్రిందితో
అడ్డముగా శయనించాడు మహావిష్ణువును చూచి సరస్వతి దిశయుక్తి వెనుదిరుగను
చూడని రెండు పాయలుగా చీలింది. తరువాత వానియంతా కలిగిన యజ్ఞపురుషుని
బ్రహ్మ చేత స్తుతి కనిత అసమయందున బంగారు సేతుయను నామమును ధరించునది. ఆయ
నమస్కరించి సరస్వతినే శక్తి స్థానమును సంపుటముతో నిలిపిన యజ్ఞములు బ్రహ్మ చూస్తి
చేసాడు శ్రీమన్నారాయణుండు సరస్వతి బ్రహ్మకు ప్రత్యక్షమై "మీరు యజ్ఞ
మొనరించిన ఈ పుణ్యస్థలము నందే నేను నిలయుడనై యుందును' అని వర
మిచ్చాడు

అనులనే పరమ పవిత్రమైన కాంచీ క్షేత్రమున వరదరాజ స్వామి నాటి నుండియు
వెలసి దేవేరియైన పెరుందేవి తాయారుతో కూడ వేంచేసియున్నాడు, ఆ చెప్పిన
దానాదినుండి ఈనాటి వరకును దినపూజ, పక్షపూజ, మాసపూజలే కాక సాంవత్సరి
కోత్సవము అతివైభవముగ జరుగుచున్నవి వివిధ వాహనాలంకారములతోను,
సాంద్ర చంద్ర గ్రంథిలతోను, జరుగుచున్న వైభవములు వర్ణనాతీతములు, ముక్తి
ప్రదములైన అయోధ్య మధుర మాయా కాశీ కంచి అవంతికాద్వారకయను క్షేత్రము
లేడింటిలోను ఈ కాంచి ప్రథమస్థానము లభించింది

పంచ ఇరువదెనిమిది విష్ణ్వాలయములు-నూట నాలుగు శివాలయములు-
ఇరువదొక్క తీర్థములు-పరాశిలలు, మామిడిచెట్టు పెట్టి పుట్టి యున్నాగు
వెన్నుమో ప్రఖ్యాతిగాంచినవని వివరించిన సదానంద యోగి మరుదినమున ప్రయా
ణం సాగించి పోయి ఒకతీర్థంలో మజిలీ చేశాడు

పక్షి తీర్థం క్షేత్ర మజిలీ

నాయనలారా! పక్షితీర్థమను స్థలము చెంగల్పట్టునందున్నది. కృత యుగము నందొకప్పుడు సర్వసంగ పరిత్యాగులు-జితేంద్రియములునైన ఎనిమిది మంది మహాపురుషులు బ్రహ్మానందముల ననుభవించుకోర్కెతో ఈ కొండపై తపమాచరించగ పరమశివుడు ప్రత్యక్షమై 'మీకేమి కావలయు' నని యడిగెను. మునులంతట నిజమును చెప్పలేక తటపటాయించుచు "మాకు మీ సేవయే కావలయు" నన్నారు. కాని సాంబశివమూర్తి వారి మనసులోని మమకారము గ్రహించినందున "యోగీంద్రులారా! నేను మీ నిజసంకల్పము తెలిసికొంటిని మీ మనసుందు గురుసు మెనిమిది పక్షులై జన్మింపుడు ఒక్కొక్కయుగమునందిద్దరు. చెంచు శిఖరాల చొప్పున ప్రతిదినము గంగాస్నానము చేసివచ్చి నా ప్రసాదమును తినిపోవు చుండుము. ఆ తరువాత జన్మమున మీరు మోక్షం పొందగల"రని తెలిపి యదృశ్యులయ్యారు

పరమశివునిచే శాపానుగ్రహ మందిన యామునులే కృతయుగమున పూష విధాతలను పేరుగల పక్షులయ్యారు త్రేతాయుగమున సంపాతి జటాయువులను పేరుగల పక్షులయ్యారు. ద్వాపర యుగమున శంభుగుప్త మహాగుప్తులను పేరుగల పక్షులయ్యారు ఈ కలియుగమున శంబర శంబరాదులను పేరుగల పక్షులై ప్రతి దినమును గంగాస్నానముచేసి ఇచ్చటకు వచ్చిపోవుచున్నారు

యాత్రికులు ఉదయపు కాలకృత్యముల దీర్చుకొని తరువాత పక్షి తీర్థంలో స్నానం చేసి కొండనెక్కిపోయి స్వాములవారికి పండ్లు, పూలు కర్పూరములు సమర్పించిన కొంతసేపటికి దేవాలయమునకు సంబంధించిన ఒక పండారం వారు వచ్చి భక్తాదులిచ్చిన ఫలాదులను సేకరించి చక్కెరపొంగలి కలశమును ఘృత పాత్ర

లం వెంటగొనివచ్చి స్వామివారికి నైవేద్యముచేసి పూజావిధానము ముగించెదరు. ఆపిమ్మట పూజారులు రెం వెదురబుట్టను-యాత్రికులు వేయగను చూపెనియుం రెండు రెండు మామములగునట్టివి గాన మార్గమునుండి రెండు బాణలుతెచ్చి వాని పిమ్మట హొంగలిని పిల-నేరని రాగి, తిరిగిపోవును. అనంతరము నా ప్రసా దము సంతరకు పంచిపెట్టుదురు

ప్రతి సంవత్సరం దేవతలకొర పర్యాయము శ్రీ వేదగిరియందున్న ఆదివా దివ్యస్థలం రుద్రకోటీశ్వర క్షేత్రము అచట వింతలు జరుగుచుండుటయు సంప్ర దాయము దేవాలయ ప్రాశస్త్యమునకు మెరుగు సమ్మానముగను మఱి దినము సంపూర్తి మంచి ధ్వని వినబడును. అంతట నా యథికారి శంఖ తీర్థములో స్నాన మొనరించివచ్చి పరిసరంబులందు వెదుకుచుండగ వారికొక మహోత్సవముతో వినబడును. వారా శంఖమును భక్తి శ్రద్ధలతో నెత్తి బంగారపుతొట్టి యందుంచి కొనిపోయి వేద గిరీశ్వరస్వామి సన్నిధికి మహోత్సవంతో విసికొనిపోయి స్వామియుంచుటయు పూజించ చెదరు ఇంతకు పూర్వమున్న శంఖముతో నిది ఎనియుంచెదరు. ఇసుక శంఖములన్నియు దేవాలయమునందు భద్రపరచియున్నవి.

పూర్వము చోళరాజు ననకున్న నిచట తపముచేసి, ప్రసన్నుడైన యీ రుద్రకోటీశ్వరుని వివాహమాడి శ్రీ వేదగిరిమీద కాపురముచున్నదని, అందువలన కోపించి త్రిపురసుందరీదేవి శ్రీ కొండదిగి వచ్చినదనియు, స్వామివారి పాద నొకభక్తుని దేవిచెంత తోడుండమని నియమించి వారు మాత్రము ప్రతి దినము త్రిపురసుందరి దగ్గరకువచ్చి పోవుచుందురను నొక కథ వినబడుచున్నది అట్లు అమ్మవారి దగ్గరకు వచ్చిన స్వామియే దిగువ తిరువంతెవుండిరి పెద్దగుడిలోనున్న భక్తవత్సలేశ్వరుండని ప్రసిద్ధి కెక్కినట్లును, చోళరాజు చోళ్యానాయకుడైనట నియు తెలియుచున్నది

ప్రతి చైత్రమాసమున స్వామికి బ్రహ్మోత్సవములు జరుగుచున్నవి. ఆ సందర్భమున దేవతామూర్తులన్నింటిని వేదగిరిమీదుగా ఊరేగింపు చేయుచుందురు. వేదగిరి మీద సంజీవి మొదలయిన దివ్యయౌషధులున్నవని నమ్మి వర్షాకాలమునందా చెట్లపైబడిన నీటిచే నేలయు పవిత్రమైనదని చాలామంది నమ్ముచున్నట్లు వివరించిన కథాసందర్భయోగి మరుదినంబున ప్రయాణము సాగించిపోయి చిదంబరంలో మజిలీ చేశాడు.

చిదంబర క్షేత్ర మజిలీ

నాయనలారా! చిదంబరం మంచి గొప్ప శివక్షేత్రము. ఇక్కడ నటరాజ స్వామి ముఖ్యదైవము. చిదంబరమునకు సమీపమున నున్న ఒక గ్రామమున నందుడను పంచమ బాలుడున్నాడు. వానికి నటరాజుమీద మొదటినుండి భక్తి శ్రద్ధ లెక్కువ. అది తెలిసికొనలేనివారు నందునికి పిచ్చి పట్టినదన్నారు. నందుడెంత స్వామిని చూడాలని తహతహలాడినా యజమాని వానిని చిదంబరం పంపడానికి ఇష్టపడలేదు.

చివరికెట్లో యజమానుని అనుమతి తీసికొని నందుడు చిదంబరం చేరుకున్నాడు. కాని తక్కువజాతి వాడైనందున వానిని దేవాలయంలోనికి రాకుండా పూజారు లడ్డగించారు. కనా దూరాన నిలువబడిన నందుడు జనంలోనుండి తొంగి చూచుచున్నాడు. వాని భక్తి కానందించిన నటరాజు తన ఎదుటగానున్న నందీశ్వరుని కొంచెం ప్రక్కకొదుగమన్నాడట. నేటికి ప్రక్కకొదిగిన నంది మనకక్కడ కనబడు తూంది. ఆ రాత్రి నటరాజస్వామి పూజారుల కలలో కనబడి 'నా భక్తుని తీసుకు రండి!' అని చెప్పాడు. మరునాటి యుదయము బ్రాహ్మణులు నందుని చేరి "అయ్యా! నిన్ను స్వామి దర్శనానికి తీసుకుపోవచ్చాం కాని ఇలా కాకుండా

[illegible] రంపబడం వంటి [illegible] వున్నాయి. సంఘటనలు [illegible] [illegible] విభూతి [illegible] [illegible] దేవాలయాధికారులు [illegible] [illegible] నటరాజ సన్నిధికి తీసుకొనిపోయారు ఇది మహాశ్చర్యకరమైన కథ

ఈ ఆలయమున నటరాజస్వామి దర్శనమిచ్చుచున్నాడు వారి ప్రక్కనే యున్న శివ కామసుందరీదేవి బంగారు ప్రతిమయై అద్భుతంగా క్రీగంట చూచుచున్నది. [illegible] ముఖమై యున్నాడు అమ్మవారికి ఎదురుగ స్వర్ణమై [illegible] స్వామి [illegible] దేవాలయంబున ఐదు ప్రాకారములు. వెలుపలి ప్రాకారమునకు [illegible] నాలుగు గోపురములున్నవి

ఐదు ప్రాకారములలోను వరుసక్రమముగ చిత్సభ-కనకసభ రాజసభ-నృత్తసభ-దేవసభ లున్నవి మొదటిదైన చిత్సభయందు శివకామసుందరీ సమేతుడై [illegible] తాండవమూర్తి నెలకొనియున్నాడు రెండవదైన కనక సభయందు నిత్యా[illegible] జరుగుచున్నవి మూడవదైన రాజసభయందు వేయికాళ్ళ [illegible] [illegible] నాల్గవదైన నర్తక సభయందు ఊర్ధ్వతాండవేశ్వరులై యున్నారు ఐదవ దైన దేవసభయందు వినాయకుడు సుబ్రహ్మణ్యేశ్వరుడు శివానంద [illegible] [illegible] [illegible] శివమూర్తి మున్నగాగల దేవశిల్పము లున్నవి

ఈ విగ్రహములకు కుడి [illegible] తెరములందు [illegible] ఉన్నవి. ఆ [illegible] ఏమున్నది? ఏమి జరుగుచున్న దెవరికిని తెలియదు. దానినే [illegible] [illegible] రహస్యములను [illegible] పరిపాటియైనది ఈ క్షేత్రమున శివగంగా తీర్థము, [illegible]తీర్థము, పరమానంద తీర్థము, వ్యాఘ్రతీర్థము, నాగతీర్థము, యోగానంద తీర్థము, [illegible] తీర్థము, బ్రహ్మ తీర్థము, శివతీర్థము అనునవి నది తీర్థములు ప్రశస్తములు.

కాంచి యందున్న ఏకామ్రేశ్వర పృథ్వీలింగము జంబుకేశ్వర మునందున్న జంబుకేశ్వర అప్పులింగము తిరువణ్ణామలై యందున్న అరుణాచలేశ్వర తేజోలింగము కాళహస్తి యందున్న శ్రీ కాళహస్తీశ్వర వాయులింగము అనబడే ఈ చిదంబరమందున్న చిదంబరేశ్వరకాశ లింగము ప్రసిద్ధి గాంచినందున ఈ క్షేత్రమును పుండరీకపురమనియు వ్యాఘ్రపురమనియు బిల్వవనమనియు చెప్పుదురని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణము సాగించి చియ్యాక్షేత్రలో మజిలీ చేసాడు

చియ్యాలీ క్షేత్ర మజిలీ

సాధుసజ్జనులారా! ఈ చియ్యాలియందు వెంచేసియున్న శైవము ప్రశస్తి వహించినది. ఇచట నెలకొనియున్న త్రిపుర సుందరీదేవి మహిమగల వేళలయందు పేరు చేసి యున్నారు. దేవాలయమునకు చేరువలో బ్రహ్మతీర్థ మున్నది. దేవా లయము యందు లింగములు-మందిరములు-భక్తుల ప్రతిమలు అనేకముగా నున్నవి. యాత్రికులు కానుకలనిన పూజా ద్రవ్యములుగాని-యితర వస్తువులుగాని దేవాలయ ములోనే కొనుగోలు చేయుచున్నారు.

బ్రహ్మాలయమునకు దగ్గరలో నొక పెద్దగుహ యున్నది. అచటినుండి సింహాసనము మీదుగా దక్షిణముగా పోయినచో యెత్తైన పార్వతీ పర మేశ్వరుల విగ్రహములు ధ్యానముద్రలో వెలసియున్నవి. ఆ పురాణపండితులను బట్టి యీ విహారమున్నారు అంటూండే పరిశోధన్ని మెల్లనెక్కి ఎదురుగా పోయి నచో శివనాథస్వామి దర్శించును పార్వతీ శరనాథుని గాంభీర్యమును చూడ లేక బ్రహ్మాది దేవతలు ప్రార్థించినందున నా దేవుడు దిగంబరుడై ప్రశాంతవదనుడై యున్నాడని చెప్పుదురు. ఈ మూర్తికి శుక్రవారమునందు పునుగు జవ్వాజి మొదలగు సుగంధ ద్రవ్యములతో అభిషేకములు, అలంకారములు, భోగములు చేయుచుండు చున్నవి

మరియు నిచటను సమీపము నందే వైద్యనాథమున్నది ఆలయము నందే వైద్యనాథులు ఉదయము ముఖమండపమున, దాలాంబిరా అష్టమహా ఒక్క మండపమును నిర్మించియున్నారు చెరువులోనే రామలక్ష్మణులు జటాయువునకు దహన సంస్కారములు గావించిన త్రేతాయుగము నాటిపుండమున్నది ప్రధానాలయమునకు మూడు ప్రాకారములున్నవి రెండు ప్రాకార మండపములను మందిరము లున్నవి వెలుపలి ప్రాకారమున నాలుగు గోపురములున్నవి అచటనే సిద్ధామృత కుండమున్నది అందలి జలము సేవించినవారికి దీర్ఘాయురారోగ్యాలు కలుగుచున్నందుననే యిచ్చటి కుండమునకు సిద్ధామృత కుండమనియు ప్రముఖ వైద్యమునకు వైద్యనాథస్వామి యనియు సార్థనామము ఏర్పడినది ఇచటి కుమారస్వామికి కార్తీకమాసములో కృత్తికానక్షత్ర ఉత్సవాలను ప్రత్యేకముగ గొప్ప వైభవములు జరుగుచున్నవి

అచటకు మరికొంత దూరమున మయూర క్షేత్రమున్నది ఈ శివక్షేత్రము కూడా కావేరీనదీ తీరపు దక్షిణమునందు యున్నది అందున్న మయూరేశ్వరుడను స్వయంభూ లింగమనియే చెప్పబడుచున్నది స్వామి ననుసరించి దేవేరియైన అభయాంబికాదేవి- గణపతి- కుమారస్వామి- సభాపతి మొదలయిన వారలకు గూడ కోవెల లమరియున్నవి వారికి పూజాది వేడుకలు జరుగుచున్నవి

అచటనే కావేరి తీరపు నుత్తరమున నున్న తిరువెంకాడునందు శ్రీ ఏకాంబరంగనాయకస్వామి వెంచేసియున్నాడు నాలుగు భుజములు, తలయందు సూర్యబింబము, నాభికమలమున చతురాననుడు, చరణములందే చంద్రుడున్న యీ మూర్తి సుందరముగ నున్నది. అందెయున్న భూదేవి కావేరి గంగా ప్రతిమలు శోభగలవి అచటను వేడుకలు విధివిధానముగ జరుగుచున్నవని వివరించెను

సద్భాసక్తులమయ్యేగి మహర్షిసంఘముల ప్రయాణము సాగించిపోయి రాజమన్నారులో మజిలీ చేశాము

రాజమన్నారు క్షేత్ర మజిలీ

నాయనలారా! పూర్వం ఈ క్షేత్రమున గోభిల మహాముని చాలాకాలం తపస్సు చేయగ శ్రీకృష్ణ భగవానుడు దర్శనమిచ్చి "మహామునీ! నీకేమి వరము కావలయు"నని అడిగాడు. గోభిలుడంతట దేవదేవుని యభినందించి తరువాత "మహాత్మా! నేను తపమాచరించినదియు, మీరు నాకు దర్శనమిచ్చినదియునైన ఈ ప్రదేశము దివ్యస్థలమై భక్తజన పాలనార్థము మీరిందే స్థిరనివాసముండుటయే నాకు కావలయు"ననగా వాసుదేవుడు సంతసించి "వత్సా! నీవు కోరినట్లనే చేసెదను. సంతాన గోపాలస్వామి యను పేరున నిలిచియుందును. ఈ క్షేత్రము ముందటి పేరిట చంపక వనమనియు దక్షిణద్వారకాపురి మనియు ప్రసిద్ధినొంద గలదని చెప్పి యంతర్హితుడయ్యాడు.

నేడా స్థలము మన్నారు స్టేషనుకు నుత్తరమున నాలుగు క్రోసుల దూరములో వెలుగొందుచున్నది. దానినిపుడు రాజమన్నారు గుడి క్షేత్రమనియు చెప్పుచున్నారు. ఇచట ఎందరో వైష్ణవులు, ఆళ్వారులును వేంచేసియున్నారు. ఈ స్థానమునందు దక్షిణమున శేషవటపత్రశాయి కిరుప్రక్కలందు భూదేవి, శ్రీదేవియు నున్నారు. మూర్తులకు విలువైన యలంకారము లున్నవి.

ఇచటి హరిద్రాతీర్థము శంఖుతీర్థము, చక్రతీర్థము, తిరువట్టతీర్థము, గోపికా తీర్థము, అగ్నితీర్థము, లక్ష్మీతీర్థము, కృష్ణతీర్థము, గజేంద్రమోక్షతీర్థము లున్నవీటిలో పెద్దదైన హరిద్రాతీర్థము ముఖ్యమైనది. ఇచ్చట ఎత్తయిన గోపురములు మనోహరముగ రూపొందిన మందిరంలో రాజమన్నారుస్వామి చంపక వృక్ష మున్నగు చేర్చుకున్నారు. సంతాన గోపాలదేవునకు వెండి రథమున్నది. ఆ స్వామిని పుత్రకాము లెవ్వరైన ప్రార్థించి ఆరాధించిన వారికి సంతానము

తలుగుచున్నదని వివరించిన సదానందయోగి మరుదినమున ప్రయాణము సాగించి పోయి కమలాలయంలో మజిలీ చేశాడు

కమలాలయ క్షేత్ర మజిలీ

నాయనలారా! ఈ కమలాలయమైన శ్రీ వాల్మీకస్వామి ప్రధానదైవము. పూర్వము దేవ దానవులకు జరిగిన యుద్ధంలో ముచికుంద మహారాజు దేవేంద్రునకు సాయంచేశాడు. దేవతలకు విజయం లభించింది. దేవేంద్రుడంతట ముచికుందుని గౌరవముగ స్వర్గమునకు తీసికొనిపోయి 'రాజా! నీ సహకారమువలన మేము మేలు పొందితిమి. నా వలన నీకేమి ప్రత్యుపకారము కావలయునో కోరుకొను' మనగ ముచికుందుడు "శచీపతి నాకితర సంపద లక్కరలేదు, నీ పూజయందుంచబడిన త్యాగరాజస్వామి విగ్రహము నిచ్చిన చాలు' అన్నాడు.

ముచికుందు డడిగిన దానిని కాదనలేక, పూజయందున్న దాని నీయలేక మనసు సంకటంబుపడిన ఇంద్రుడు మరికొన్ని విగ్రహములట్టివే చేయించి యందు నీకు కావలసిన దానిని తీసికొమ్మనగ రాజేంద్రుడొక దానిని తీసుకొనిపోయాడు. ముచికుందుని స్వప్నమున నాటిరేయి త్యాగరాజస్వామి కనబడి "నరపాలా! నీవు తెచ్చినది నిజమైన పూజలోని ప్రతిమకాద"ని చెప్పినందున నాతండు మరునాడు దేవేంద్రుని యొద్దకుపోయి "యిదిగో, నాకు నీ పూజయందున్న దొక్కటే కావల"నన్నాడు. పురందరు డేమియు ననలేక విగ్రహంబుల నన్నింటిని రాజుకి యిచ్చి పంపించాడు.

ముచికుందుడంతట దానిని భూలోకమునకు గొనివచ్చి దేవేంద్రుని పూజ యందుంచబడిన ప్రతిమ లింగమనీ తిరువారూరునందు ప్రతిష్ఠ గావించిన పిదప వానిని తిరువాయ్మూరు తిరుక్కోవిల తిరునల్లారు తిరుక్కారాయిల్ తిరుమరైక్కాడు వేదారణ్యము అనుచోట్ల స్థాపన చేశాడు. ఈ క్షేత్రములన్నియు మొదట తిరువారూరునకు చుట్టుపక్కలనున్నది తిరువట్టూరునందున్న తిరుమల

ప్రాకారము చెన్నపురికి యుత్తరమున నైఋతిమైళ్ళ దూరమున నున్నది. తిరువాప్పూరులో దేవార్చితమైన త్యాగరాజమూర్తినే వల్మీకేశ్వరుం డనుచున్నారు

పూర్వ మొకానొక సమయంబున దుర్వాస మహాముని చేసిన ఘోర తపసును తానందించి త్యాగరాజస్వామి వల్మీకము నుండి సాక్షాత్కరించినందున నాదేవునకు వల్మీకేశ్వరుండను పేరు వచ్చినది దానికి చేరువయందే దుర్వాసముని సమాధియు గలదు ఈ క్షేత్రమందలి స్వాములవారి తీర్థ ప్రసాదంబులచెట్టి కట్టు బాటులు లేవు స్వామికి వార్షికాదాయములురాగల సదుపాయంబులున్నవి ఇచటి కీలాస్థానము నందొక క్రోసు దూరములోని హాటక క్షేత్రమందు శ్రీరామునిచే పూజింపబడిన అన్నపూర్ణా విశ్వనాథమూర్తులు గణపతి, కుమారస్వామి, చండికేశ్వర మూర్తులున్నవి. దేవాలయ మండపములో శ్రీరుద్ర పాదములు శ్రీరామ పాదములు కన్పట్టుచున్నవి యాత్రికు లిచట పిండములు వేయుదురు పురదాహ్య ప్రదేశమున హనుమత్సమేత సీతారామ లక్ష్మణాలయ మున్నది

హాటక క్షేత్రమందలి అన్నపూర్ణా విశ్వనాథ విగ్రహము లొక చోళరాజ ప్రతిష్ఠలట. రాజుగారి ఆలమందలోని యొకావు పొదుగున పాలెన్నడును కనరాక నుండుటచే, రాజు కారణ మేమియో తెలిసికొన నొక దినంబున గనపువేయ వచ్చిన గోవును వెంబడించెనట ఆవు దూరముగా బోయి పుట్టమీద నిల్చి పొదుగులోని పాల నందు విడచుట గాంచుటం జూసి రేడా పుట్టను త్రవ్వించి చూచుటయు, భూమి యందే అన్నపూర్ణా విశ్వనాథ విగ్రహంబులు కన్పించుటయు జరిగినందున చోళ రాజా మూర్తుల కాలయము నిర్మించి పోషణ సౌకర్యముల కల్పించెననియు దెలియు చున్నది ఆవు పాలు పిండబడిన పుట్టగల చోటునందే క్షీర పుష్కరిణి యేర్పడిన దనియు క్షేత్ర పురాణములు చెప్పబడుచున్నవి క్షీర పుష్కరిణి యందు గంగా యమున సరస్వతి గోదావరి కృష్ణ తుంగభద్ర కావేరి తామ్రపల్లి సరయూ నదుల మహాత్మ్యము కలదని ప్రతీతి

కమలాలయ తీర్థము నందనేక మండపములు ఘట్టములు గలిగి మిగుల విశాలముగనున్నది అదియంచోట సప్తఋషులు తపసు చేసినట్లును చెప్ప

మున్నాయి దేవాలయ ప్రాకారమును నూటెనిమిది చిన్న చిన్న గుడులున్నవి దేవ
ళంచునకు కూడ ప్రాకారము, నాలుగు గోపురములున్నవి మొదటి ప్రాకారములో
వేయికాళ్ళ మండపమున్నదని శపించిన సదాసంపయోగి మధదినంబున ప్రయా
ణము సాగించిపోయి కుంభకోణంలో బసచేశాము

కుంభకోణం క్షేత్ర మజిలీ

నాయనలారా! ఈ కుంభకోణమున కుంభేశ్వర, నాగేశ్వర, సోమేశ్వర,
కాళహస్తీశ్వర, విశ్వేశ్వర, గౌరీశ్వర, అభిముక్తేశ్వర, బాణపురీశ్వరాలయములు శివాల
యంబు లెనిమిదియు, చక్రపాణి, వరాహస్వామి, రంగనారాయణాది విష్ణ్వాలయము-
లారు ప్రథమ శ్రేణికి చెందినవి మంగళాంబికా సమేత కుంభకోణేశ్వరాలయము-
సీతాసమేత రామాలయం-కోమలవల్లీ సమేత శార్ఙ్గపాణి దేవాలయం విజయవల్లీ సమేత
చక్రపాణి దేవాలయం జ్ఞాన ప్రసూనాంబా సమేత నాగేశ్వరాలయం - సోమసుందరీ
సమేత సోమేశ్వరాలయం - బాలాంబా సమేత, బాణపురీశ్వరాలయము - అమృత
వల్లీ సమేత అవిముక్తీశ్వరాలయం - అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరాలయం - యోగాంబా
యాంబా సమేత ఐరావతేశ్వరాలయం - త్రిపురసుందరీ సమేత గౌతమేశ్వరాలయము
ఇవేగాక భూతవరాహస్వామి దేవాలయములు మొదలైనవెన్నియో కలవు

పూర్వము చంద్రుడు తపసుచేసి శ్రీమన్నారాయణుని సంతోషింపజేసి
ఐశ్వర్యములను ప్రసాదింపు"మని కోరగా శ్రీమన్నారాయణుడు - లక్ష్మితో నెడబాయుటచే
పల సేయుచుగిన లక్ష్మి యిప్పుడు నా చెంతలేదు కోరిక తీర్చుటకు వీలుగాదనెను మేము
తాపములు దాల్చుచున్న సమయంబున-నామె వైకుంఠము నుండి వెడలి స్వర్గలోక
భూలోకమంతటి కుంభకోణ క్షేత్రమునందు స్వర్ణ పంకజారణ్యమున మంగళాంబికా
-నామంబున-నవతరించి యున్నది. అతడిట నేనును కుంభకోణేశ్వరుడనై మంగళ
దేవత చెంతనే యుండబోవుచున్నాను

లక్ష్మీదేవి యిచట పరిశుద్ధాత్మతో తపసుచేసి నిర్మించిన లక్ష్మీ సరోవరంబున మునింగినవారికి వైకుంఠము సిద్ధించుట యందనుమానములేదు. బ్రహ్మాది దేవతలు ప్రతి సంవత్సరమును వచ్చి లక్ష్మీ సరోవరంబున పవిత్ర స్నానములు చేసి పోవు చున్నారు. క్షేత్రమున మూడురాత్రములు నిద్రించినవారికి బ్రహ్మలోక ప్రాప్తి యగును. 'నీవచ్చటకుబోయి అందు వెలసియున్న నా కుంభకోణేశ్వర మూర్తినారా ధించితివేని నీ సంకల్పము తప్పక నెరవేరగలదని చెప్పి యదృశ్యమయ్యాడు

చంద్రుడు కుంభకోణమునకు పోయి లక్ష్మీసరోవరంబున స్నానమాచరించి మంగళాంబికా కుంభకోణేశ్వరు నారాధించిన తరువాత వానికి సర్వసంపదలు లోక పూజితము నవగ్రహ మండలమున స్థానములు ప్రాప్తించినవని వివరించిన సదానంద యోగి మరుదినంబున ప్రయాణం సాగించిపోయి శ్రీరంగంలో మజిలీ చేశాడు

శ్రీరంగక్షేత్ర మజిలీ

నాయనలారా! శ్రీరంగనాయకస్వామి నిలయమైన శ్రీరంగం మహా మహిమలు గలది ఆదియందు శ్రీరంగనాయకస్వామి ప్రతిమను పూజించుకొనుటకు గాను నారాయణమూర్తి బ్రహ్మదేవుని కీయగా - బ్రహ్మ మనువునకు వైవస్వత - మను విక్ష్వాకుని కీయగా సూర్యవంశీయులనుండి శ్రీరామునకు సంక్రమించె. రాముని నుండి విభీషణునకు లభించింది విభీషణుడు దానిని లంకకు గొని పోవుచుండగ దేవతలందరు అంతరాయం కలిగించాలనుకున్నారు

అయోధ్యనుండి లంకకు పయనించుచున్న విభీషణుడు ఉభయ కావేరి నదుల మధ్యభాగమునకు చేరునంతలో సంధ్యాసమయమయింది. రంగనాయక

విగ్రహమును నేలమీద పెట్టరాదనియు, అటుల పెట్టినను తిరిగి పెకలించుట సాధ్యం కాదనియు వానికి తెలియును అందువలన అటు యిటు చూచి సమీపమునందున్న యొక బ్రాహ్మణుని పిలిచి "అయ్యా! నేను సంధ్య ముగించుకొని వచ్చువరకు నీవీ బొమ్మను పట్టుకొనుము నీకు మంచి బహుమతినిస్తా" నన్నాడు ఆ మాయా బ్రాహ్మణుడు విభీషణుని మోసగించుటకై మారు రూపమున వచ్చిన వినాయకుడు. వాఞ్ఛిత సమయం దొరికినదని లోలోన సంతసించుచు పైకి "అటులనే పట్టుకొందును కాని నేను నిన్ను మూడు పర్యాయములు పిలుచునంతలో నీవు రావలయు"నన్నాడు. విభీషణుడందులకు సమ్మతించాడు

ఆయన స్నానం చేయుచుండగనే మాయా బ్రాహ్మణుడు ముమ్మారు పిలిచి, రంగనాయకస్వామి ప్రతిమను భూమిమీద దించి వెళ్ళిపోయాడు విభీషణుండంత కొంచెం తొందరగ సంధ్యావందన క్రమం నెరవేర్చుకొని వచ్చి యెంత బలమునుపయోగించి పెకలింప చూచినను విగ్రహ మందుండి కదలనయినా కదలలేదు అంతట స్వామి ప్రత్యక్షమై "రావణానుజా! పూర్వమొకప్పుడు కావేరీనది నన్ను తపస్సుచే మెప్పించి "నన్ను గంగానదికన్నను మించి పవిత్రురాలినిగా చేయు"మని యడుగగా నేనామోదించి "కొలది దినములలో నేను నీ తీరమునందే వెలియుదును అప్పుడది మహాక్షేత్రముకాగలదు నీయందు స్నాన పానదానములు చేయువారి జన్మజన్మాంతర పాపములు హరించునట్లును, వారికి సకల సంపదలు కలుగునట్లును, అంత్యమునందు వారికి కైవల్యము సిద్ధించునట్లు కరుణించెదనుగాన నీ యభిమతం నెరవేరగల"దని వరమిచ్చి యుంటిని ఇపుడా కార్యము నీ వలన నెరవేరినది. నీవిచటనే నన్ను సేవింపు"మని చెప్పి యదృశ్యమయ్యాడు

తరువాత రంగనాయక భగవానుని కిచట సాలయ ప్రాకారములు ఏర్పడినవి ప్రధానాలయమునకు నాలుగు శిఖరముల మధ్య విమానము కలదు స్వామి వేదికలాంటి యున్నత స్థానమున పడమరగ తలనుంచి లంకవైపు చూచుచు శయనించి యున్నారు ఆలయమునకు ప్రాకారములున్నవి ప్రతి దిన

మిచు స్వాములవారు మేల్కొనుటకు వీణావాద్యము జరుగుచున్నది సూర్యో
దయ ప్రాంతమున పూజారులు కావేరి తీర్థము తెచ్చెదరు గుడి తలుపుల
కొంచెంగానే తెరచి లోపలకు పోయినవారు స్వామికి అర్ఘ్యముచూపి, దంతధావనము
చేయించి, దీపారాధన చేసి, నవనీత నైవేద్యము చెల్లించి అలంకారము గావిం
చిన పిదప తలుపులు పూర్తిగా తెరపించి భక్తులకు రంగనాయకస్వామి వారి విశ్వ
రూప ప్రదర్శనము చేయింతురు

మరికొంచెము సేపటికి పాలు, రొట్టె, వెన్న నివేదనల నిచ్చి - పొంగ
లిపటికి పొంగలి దోసెల విందు చేయించి-ఆ తరువాత రాజభోగము మధ్యాహ్న
మా డేవిచి పెద్ద బియ్యముతో వండిన అన్నముకూరలు పచ్చళ్లు క్షీరాన్నము పంచ
భక్ష్యములు నైవేద్యము మొసరించి-ప్రత్యేకంగా క్షీరాన్న మూహా నైవేద్యమును
చెల్లించుచు పిమ్మటవారిగా యాత్రికులకు ప్రసాద వినియోగమును గావించెదరు
స్వామివారు నిత్యము కస్తూరీ తిలకంబునే ధరించుచున్నాడు

ఆలయ మొదటి ప్రాకారమునందు ఉత్సవులు గరుత్మంతుడు మొద
లుగు మొదలగు వారున్నారు, రెండవ ప్రాకారమునందు విష్వక్సేనులు మొద
లున్నారు తూర్పు భాగమునందు త్రోవ పద్మమున్నది అట్లనే యజ్ఞము
నందొక వావి కలదు అందలి నీటిని స్వాములవారి సేవయందుపయోగించెదరు
సుదర్శన ప్రతిష్ఠగా యుక్తి చక్రమున్నది మూడవ ప్రాకారమునందు పంచ
రంగాపాఖ్యానాదులు నెలకొనియున్నారు వారికి ప్రదక్షిణములు జరుగుచున్నవి
నాల్గవ ప్రాకారమునందు స్వామి విధిముఖముగా వాసముండుట నిలచి నమస్క
రించుచున్నాడు మరియు హాస్యమూహము పుష్య పుష్కరిణియు నున్నవి
అందెందరో హిరణ్య శ్రాద్ధము చేయుచుందురు ఐదవ ప్రాకారమునందు
వేణుగోపాల మండపము, రంగనాయకిదేవి మందిరము, ఆళ్వారుల సన్నిధి మహా
బలిపీఠము లున్నవి బిల్వవృక్షమునకు దక్షిణముగ మహోన్నత మేడావశి పంచ
దినమునుండి పదిరోజులు తెరచి యుంచెదరు మిగిలిన ఆరవ, ఏడవ, మొదటి
దవ ప్రాకారములలో వరుసగ ద్రావిడులు పూజారి వైష్ణవులు, హిందువులు నివ

సించి యున్నారని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణం సాగించి పోయి సీతా రామేశ్వరంలో మజిలీ చేశాడు

రామేశ్వర క్షేత్ర మజిలీ

నాయనలారా! మనమిప్పటికి కాశీనుంచి బయలుదేరి క్షేత్రములలో మజిలీలు చేయుచు చేరవలయుననుకొనిన రామేశ్వరమునకు వచ్చితిమి ఇక మీకు నేను రామేశ్వర చరిత్రను యిందున్న పుణ్యతీర్థాలు వానిని గురించియు విపులముగ చెప్పెదను దీనిని సీతారామేశ్వర మనియు చెప్పుదురు, సేతునిర్మాణ మెట్లు జైనదో తెలిసికొనండి

త్రేతాయుగమున దశరథ మహారాజు అయోధ్య రాజధానిగ కోసల రాజ్యమును పాలించాడు దశరథునికి శ్రీరాముడు పెద్ద కుమారుడు. రాముని భార్య సీత ఒకానొక కారణమున శ్రీరామచంద్రుడు తండ్రిమాట నెరవేర్చుటకు గాను దండకారణ్యములో నివసించవలసి వచ్చింది అప్పుడాయన భార్యయైన సీతయు, తమ్ముడయిన లక్ష్మణుడును రామునననుసరించియే వున్నారు. వారు ముగ్గురు పంచవటి ప్రాంతము నందొక పర్ణశాల నిర్మించుకొని యందుకాపుర మున్నారు.

దండకారణ్యం రాక్షసులది దాని కధికారి లంకాధిపతియైన రావణేశ్వరుడు రాముడు దండకారణ్యము నందున్న రాక్షసులను చంపాడు. రావణాసురుడు రామలక్ష్మణులు యింటలేని సమయాన మాయోపాయంచేసి సీతనెత్తుకొనిపోయి తనలంకలోని యశోకవనమందుంచాడు ఇక్కడ రామలక్ష్మణులు సీత జాడతెలియక అడవియంతా గాలించారు చివరకు జటాయువను పక్షి ద్వారా వారికి కొంత విషయం తెలిసింది రామలక్ష్మణులిద్దరూ ముందుకుపోయి ఋష్యమూక పర్వతం మీదనున్న సుగ్రీవుడనే వానరరాజుతో స్నేహం చేశాడు సుగ్రీవునితోపాటు సుగ్రీవుని మేనల్లుడు - మంత్రియునైన హనుమంతుడు రామునికి నమ్మిన బంటయ్యాడు

వాలి, సుగ్రీవులు కిష్కింధనేలు వానరరాజులు. వారిలోకి వాళ్ల-భార్యల

మంచుడు ఒకప్పుడు దుందుభియనే దానవునితో పోరాడుతూ ఋష్యమూకాద్రి గుహలోనికి పోయి ఎన్ని నెలదాకా బయటకురాలేదు సుగ్రీవుడప్పుడు అన్న గుహలోనే చనిపోయాడని చెప్పి కిష్కింధకురాజై వాలిభార్య తారను తన వశం చేసుకొని సుఖంగా వున్నాడు కాని వాలి నిజంగా చనిపోలేదు గుహలోనే దుందుభిని చంపి దాని కళేబరాన్ని కాలితో తన్నాడు అది పోయి ఒక మునీంద్రుని ముంద పడినందున ఆ ముని కోపము నిటు అడుగువేసినవాడెవడైనను కాని, ఇంకొకమారీ కొండమీదికి వస్తే తలపగిలి మరణిస్తా'డని శపించాడు అంతట వాలి తిరిగి యింటికి పోయి చూడగా తమ్ముడు సింహాసన మెక్కిన సంగతి తెలిసింది వాలి కడుపు మండి పోయింది వెంటనే సుగ్రీవుని పట్టుకొట్టి లాగి నాలుగు తన్ని పెట్టి గెంటివేసి వేసి తన తమ్ముని భార్య రుమ సంహరించాడు సుగ్రీవుడేమీ చేయలేక ఋష్యమూకాద్రిమీద చేరి కాలం గడుపుతున్నాడు ఇంతలో వారికి రామలక్ష్మణులు తోడయ్యారు

ఇప్పుడు రాముడు వాలిని చంపి సుగ్రీవుని భార్య రుమను తిరిగి సుగ్రీవున కిచ్చేటట్లుగను సుగ్రీవుడు తన బలగంతో రావణాసురుని చంపి రాముని భార్య సీతను తిరిగి రామున కిచ్చేటట్లుగను ఒడంబడికలు జరిగినవి ఇచ్చిన మాట ప్రకారం శ్రీరాముడు వాలిని వధించి సుగ్రీవుని కిష్కింధ రాజ్యానికి ఎదురులేని రాజును చేశాడు సుగ్రీవుని కిప్పుడు తన భార్యయేకాకుండ అన్నగారి భార్య తార కూడ ప్రియురాలయింది వాలి కొడుకు అంగదుడు అనుచరుడయ్యాడు

మొదటి నిర్ణయం ప్రకారం సుగ్రీవుడింక తన వానర సైన్యంతోగూడ రామునికి తోడు చేయవలసిన పని మిగిలిపోయింది దానికై సీతయున్నజాడ తెలిసికొని రావలసినదిగా నియమించి వానరులను నలుదిక్కులకు పంపించాడు నూరు యోజనముల సముద్రమును [illegible] మార్గమునుదాటి లంకను చేరుకున్న హనుమంతుడు సీతనుచూచి మాటాడి తిరిగివచ్చి రామునకు చల్లని వార్త విని పించాడు ఇప్పుడు రామలక్ష్మణులు సుగ్రీవుడు సుగ్రీవుని బలమంతా కలసి

లంకకు పోవలయునని సముద్రుణ్ణి అడిగాడు సముద్రుడు చాలా [illegible]
ఉన్నందున దిగిపోవడం కాని-లేదా పోవటం కాని సాధ్యము కాదు [illegible]

శ్రీరాముడు సముద్రుని మాటలు [illegible] [illegible] [illegible]
లేవన్న మహోగ్రహంతో ఆగ్నేయాస్త్రాన్ని ప్రయోగించి [illegible] వేస్తానని
గర్జించాడు ఆ సమయంలో ప్రసన్నుడైన సముద్రుడు 'రామచంద్రా! [illegible]
వనరులు నీ కార్యము నెరవేరుటకు [illegible] [illegible] [illegible]
మైన నలనీలాచార్యులను సోపినట్టిరున్నారు వారు [illegible] [illegible] [illegible]
యుద్ధరంగములను అసాధారణ ప్రజ్ఞులవారు [illegible] [illegible] సముద్రం
మీదుగ వారధి నిర్మింతురు [illegible] [illegible] [illegible] [illegible] అంతే
కాదు-నీలాచార్యుని నీ సేనకు నాయకత్వము [illegible] [illegible] [illegible] [illegible]'
అని చెప్పాడు

రాముని కోరిక నిరాకరించని నలనీలులు వారధి నిర్మించారు రాముడు
లంకకుపోయి యుద్ధంలో రావణాసురుని [illegible] [illegible] [illegible]
డకు వచ్చేటప్పటికి రామునకు రావణుని చంపిన బ్రహ్మహత్యా పాతకము [illegible]
చాపు హరించిపోయింది అందున రాముడు [illegible] [illegible] చేసి [illegible]
మరల చాపును పొందగలిగాడు ఆనాడు రామునిచే ప్రతిష్ఠ చేయబడిన లింగమే
రామలింగేశ్వరుడని ప్రసిద్ధికెక్కి యున్నాడు ఆ సమయమందున సీత, లక్ష్మణుడు,
సుగ్రీవుడు, హనుమంతుడు మొదలైన వారందరూ వారి వారి పేరులు మీద
లింగముల నింక ప్రతిష్ఠలు చేశారు అప్పటినుండి తీర్థములు [illegible] ఆ
తీర్థము లన్నింటిలోను [illegible] [illegible] తీర్థము ప్రధానమైనది

ధర్మపుష్కరిణీ ప్రభావము

నాయనలారా! పూర్వము గాలవ మహాముని దక్షిణసముద్ర తీరమందలి గంధమాదన పర్వతము దగ్గరలో ధర్మపుష్కరిణీతీర్థము చెంత చిరకాలము తపమాచరింపగ శ్రీహరి ప్రత్యక్షమై "ఏ వరము కావలయు" నన్నాడు గాలవుడంతట నాగశయనునకు నమస్కరించి "ఇందిరా రమణా! నేను సర్వదా మిమ్మే తలచుచు నుండి మీ సేవ చేయుచుండునట్టి వరమి'మ్మని యర్థించాడు

లక్ష్మీనాథుడంతట "గాలవా! చాలాకాలము నాడిక్కడ ధర్ముండను యోగి యొక తీర్థమును నిర్మించుకొని అందు స్నానాదులు చేయుచు తపో నియమంబు పాలించుచుండగ శంభుడు ప్రసన్నుడై భక్తుని యభిమతంబేమని యడిగాడు ధర్ముడంతట "దేవా! నేను సదా మీ పరిచారకుండనై యుండునట్లును, నా పేరి ప్రపంచమున చిరస్థాయిగ నిలిచియుండునట్లును ననుగ్రహింపు'మని ప్రార్థింపగ పరమేశ్వరుండు సుముఖుండయి "భక్తాగ్రణీ! అట్లైన నీవు నంది యాకారం ధరించి నాకు వాహనమై యుండుము' మని చెప్పి వృషభ వాహనుండై కైలాసంబునకు పోయినాడు అ ధర్ముని పేరనే తీర్థము ధర్మపుష్కరిణియై ప్రకాశించుచున్నది కావున నీవీ పుష్కరిణీతీర్థము చెంతనే మరికొంత కాలముండుము తరువాత నాయందైక్యమొందెదు"వని చెప్పిన యనంతరమున నదృశ్యత మొందాడు

ఈ ధర్మపుష్కరిణికే చక్రతీర్థంబని యొక పేరుగలదు పూర్వము విశ్వావసువు గంధర్వుని కుమారుడు దుర్దముడనువాడు కొందరు స్త్రీలతో గూడి యొక జలాశయంబున వస్త్రములు లేకుండానే జలక్రీడలాడుచున్న సమయంబున వశిష్ఠ మహామునియు నచటకు రావడం సంభవించింది మహామునిని చూచిన స్త్రీలు వెంటనే లేచిపోయి బట్టలు ధరించి దూరమున నిలువబడియుండ దుర్దముడు మాత్రము చలించక నందే దిగంబరుడై విహారచేష్టలు గావించుటం జేసి వశిష్ఠ

దాగ్రహించి "ఓయా! ఉన్మదాంధుడవు నీవు భూలోకమున రాక్షసుడవై పుట్టు" మని శపించాడు

శాపమునుండి మోచనమున్న శ్రీలంపటునకున్న యతీంద్రుని పాదము లంటి 'మహామునీ! మా నాయందు కాగ్రహించవలసి నిది ఏమి? మా గర్వమే! ఆపచారము చేసుకొనుచుంటిమి మా నేరాలక్షించి నిర్వాణపటు శాపవిమోచన మార్గం తెలియింపు"మని ప్రార్థింప నారదుడును దయ దలంచి "ఋషులారా! మా శాపము తిరుగులేనిది కావున నీవిందు దానవుండవయి జన్మించుట తప్పదు కాని కొన్ని సంవత్సరములకు రాక్షసయోనియందు శ్రీమన్నారాయణమూర్తి చేతి సుదర్శనముచే తెగిపోయిన పిమ్మట తిరిగి నిజాకారము నొందగల"రని చెప్పి వారినోదార్చాడు ఊర్ధ్వముకుడును గర్వముడిగి మునీంద్రునకు నమస్కరించి ప్రియురాండ్రతో తన నివాసమునకు తిరిగిపోయాడు

కొంతకాలమున కాతండు భూలోకంబున భయంకర రాక్షసుడయి యమపుర ిం వి లోకకంటకుడయ్యాడు మాధవుండిచ్చిన యానతి ప్రకారము గాలవ మహాముని యీ ధర్మ పుష్కరిణీ ప్రాంతమునందే జపతపంబుల చేసికొనుచు సంచరించు చుండగ దానవాకారము దాల్చిన దుర్దముండరుదెంచి గాలవుని పట్టబోయాడు ఆ సమయంబున గాలవుండు ప్రాణభయమునొంది "హా! శ్రీహరీ!" యని ఒక్కమారు బిగ్గరగా కేకలిడినంతనే విష్ణుచక్రము పరుగు పరుగునవచ్చి దానవుని ఖండించివేసింది అంతటితో శాపవిముక్తి పొంది నిజరూపము ధరించిను చక్రపాణి సుదర్శనముతో "నేటి దినమునుంచి యీ ధర్మపుష్కరిణి యందే నివసించి యుండుము ఇందు స్నానమొనరించి నా భక్తులను దుష్టశక్తులేవియు బాధించు నట్లు నా యానతి లేదు నీవు వారిని రక్షింపుము ఇకనుండి యీ తీర్థము చక్రతీర్థమనియు చెప్పబడుగాక" యని పలికి యంతర్ధానమయ్యాడు

గంధమాదన పర్వతము

నాయనలారా! గంధమాదన పర్వతము సేతువు ననుసరించి సముద్రము లోనికి చొచ్చుకొనిపోయి యున్నది ఆ కొండను నెక్కగలిగినవారికి బ్రహ్మహత్యా దోషములు సైతము హరించుటయేగాక బ్రహ్మలోకమునకు మార్గము దొరుకును యందు సందేహము లేదని పౌరాణికులు చెప్పుచున్నారు అచట వెంచేసియున్న గౌరీసమేత మహాదేవుని లక్ష్మీనారాయణులు, సరస్వతీ బ్రహ్మ, శచీ దేవేంద్రులు! సమస్త మునిబృందారకులు సేవించి ధన్యులైనారు ఆ పర్వతము మీద నున్న తీర్థము పేరు తలంచినంతనే జన్మ జన్మలలోని పాపములు హరించి పునర్జన్మలేని శాశ్వత కైవల్యము లభించునని మహర్షులు తెలుపుచుండి నందున నా నరో వరంబున స్నానపాన దానములు చేసిన దానెంత పుణ్యమో చెప్పనలవిగాదు

ఒకప్పుడు పృథమతి యను శూద్రుండు గంధమాదనపర్వత ప్రాంతానికి పోయి మున్యాశ్రమం నందున్న యోగీంద్రులను దర్శించి నమస్కరించి యనంతరము "తపోధనులారా! జన్మచే నేను శూద్రుండనైనను నాకు వేదాధ్యయనం సేయ భ్రాంతి కలదు నాకు వేదమంత్రములను బోధించి నాచే యజ్ఞయాగాది క్రియల చేయింపు"డని ప్రార్థించాడు మునులందరు నిరాకరించిరి "ఓయీ! నీవిది యడుగరాని కోరిక వేదం పఠించుటకు, వేదవిద్య నాచరించుటకు నీకధికారం లేదు కాని నీ యందభిమానం చూపి యీ నిబంధన నతిక్రమించి యే బ్రాహ్మణుండేని నీకధికారం మిచ్చెనేని యాతండు నరక మనుభవించుట తప్పదు కావున నీవు విప్రపాదుల కుపచర్యలు చేయుచు జీవింపు"మని హితబోధ చేశారు

దృఢమతి కొమారులు స్వచ్ఛమైన వారింగిపోయి ఒక్కొక్కరు గట్టు నాటుకొని జలాశయం నిర్మించుకొని పూలవనం పెంచుకొని దేవతార్చనలు నలుపుచు పంచయజ్ఞాలు దినము మత మాచరించి చాలా కొంతకాలం గడిచింది. ఒకనాడు గర్గముని వంశానికి చెందిన సుమతి యనే తెల్లని ప్రాయంబున దాని బ్రహ్మచారి ప్రతి వాని తిథి ముహూర్తాలు లోపించి నాటిని సంస్కరించి వృత్తమంత్రి వేదాధికారం ఇచ్చి యజ్ఞముల చేయించు చుండ కొంత దినముల తరువాత మరణించాడు

చనిపోయిన సుమతి సర్పములో కొన్ని పిల్లయంబుల కాలము వర్షములను వసించిన తరువాత భూమిమీద చెట్లుగను - కాయకూరలుగను జన్మసత్తి యను పిమ్మట చండాల శూద్ర వైశ్యులందు పయించిన యనంతరమున బ్రాహ్మణుల యందు బుట్టి గిరిగాడు అట్లు జన్మించిన విప్రకుమారుండు చిన్న వయస్సు బ్రహ్మరాక్షసి పట్టి పీడింపబడుచుండ నాతని తండ్రి కుమారునిపై దిగులొందిపోయి అగస్త్యుని కియుదంత మంతయు చెప్పుకున్నాడు. అగస్త్యుండును కర్తవ్య మాలోచించి “భూసురోత్తమా! భయపడవలసినది లేదు. గంధమాదన పర్వతమ మీదనున్న తీర్థం బున నీ కుమారుని మూడు దినములు స్నానములు చేయింపుము ఆ తీర్థమందలి మహాత్మ్యంబున నెట్టి ఘోర ప్రేత పిశాచముల బాధలైనను తీరిపోవును సందేహము మానవము లేదు. అతండు సుమతియైన నాడు చేసిన పాపంబులను నశించగలవనియు నుపదేశింప నా బ్రాహ్మణుండవ్విధంబున తనకుమారుని గంధమాదన పర్వతమందలి కుండమున స్నానము చేయించి నంతనే విప్రకుమారుని నావేశించియున్న గ్రహపీడ తొలగిపోయింది పాపములు హరించినాయి పూర్వ జన్మ జ్ఞాన ముదయించినదని సదాసందయోగి శిష్యులకు వివరించాడు

సీతా సరోవర తీర్థము

నాయనలారా! సీతా రామేశ్వరమునందలి పవిత్రమైన తీర్థములు [illegible] విధిగా సమస్త తీర్థములందలి ప్రభావముతో [illegible] సంఘ [illegible] ప్రసిద్ధులు కాలయము [illegible] ఇంచి 'జానకీ, నివింతవాలము [illegible] లయిగిచేయని నీవు [illegible] చేయవలసినది [illegible] రామునియ 'ని శాసించాడు [illegible] ఉగ్రరూపము [illegible] సేవముగా వెలుగులవచ్చి [illegible] ప్రభావము [illegible] ఆ సమయమునందు సీతాదేవి [illegible] సీతా సరోవరమును పేరు వచ్చింది.

సంఘాంత్రి ప్రాంతమున [illegible] నాయనకు [illegible] ఆ [illegible] సంతానము [illegible] 'నసని పంటము నిలుపు [illegible] నిమాయము చేసితాని [illegible] ఈ సీతా [illegible] సంతోషించి [illegible]

[illegible] ఉత్తరాయణమున [illegible] ప్రాంతము [illegible] తీర్థములకు [illegible] మంచి పండె [illegible]

యుద్ధంలో దేవేంద్రుడు ఎదరానిపాట్లు పడిన తరువాత ఎటులనో దానవ రాజేంద్రుని సంహరించాడు. ఆ పాలాసురుని చంపిన కారణంబున దేవేంద్రునకు బ్రహ్మ హత్యా పాతకం చుట్టుకుంది. అంతనెంతో విచారించుచున్న దాతలు బాధలు తాళ్ళ శక్తి యున్నతి చూడలేక శచీదేవి దేవగురువులైన బృహస్పతి భగవానుల వారిని దర్శించి మునీంద్రులను రావించి వారి ఎదుట మర్యాదలు గావించిన పిదప "మహానుభావు లారా! దానవుని చంపిన నా పెనిమిటికి బ్రహ్మహత్య పాతకము పట్టుటకేమి కారణము! పట్టిన ఈ దోషము పోవు పేద మార్గ మేమని అడిగింది.

అంతట ఋషులు 'అమ్మా శచీదేవీ! నీ పతిచే చంపబడిన వృత్రా సురుడు రాక్షస వంశమువాడే కాని అతడు బ్రాహ్మణుని యందుచే జన్మించిన కారణమున దానవునకు బ్రహ్మహత్యా పాతకము సంభవించినది. సీతా రామేశ్వరము నందున్న సీతా సరోవరమందు మునిగినచో ఇంద్రుని పాపములు నిశ్చ యముగా హరించగలవు. ఆ తీర్థము సంపత్తి ప్రభావమున్నదని చెప్పారు.

బృహస్పతి సలహాననుసరించి శచీదేవియు, జయంతుడు మున్నగు వారు దేవేంద్రుని సీతా సరోవరంబున మూడు దినములు స్నానము చేయించి నంతనే వానిని చుట్టుకొనియున్న బ్రహ్మహత్యా దోషమంతయు సూర్యకిరణ్ పగిలి మంచుబంధంబున మాయమైపోయింది. దేవ మునీంద్రులంతట నా తీర్థ ప్రభావము నకు మహాశ్చర్య చకితులయ్యారు.

రామకుండ ప్రభావము

నాయనలారా! అగస్త్యముని శిష్యులలో నిష్ఠాపరుడైన సుతీక్ష్ణుండు రామ కుండమున ప్రతిదినము స్నానమాచరించి పదివేల రామనామ స్మరణము సేయు

చుండ కొంత కాలంబునకు శ్రీరామచంద్రుడు దర్శనమిచ్చి భక్తుడడిగిన చందంబున వానికి అష్టైశ్వర్యల జ్ఞానము, పరకాయ ప్రవేశ విద్య, గాలిలోను గగనమందున ఎగి రించు శక్తి అరువది నాలుగు కళలందు పాండిత్యము జంతువులు పక్షులు క్రిమికీట కంబులు భాషించునట్టి భాషాజ్ఞానము మొదలగున వన్నియు ప్రాప్తించునటుల వర మొసంగెను కావున రామకుండముతో సమానమైన తీర్థమెందునలేదని చెప్పబడు చున్నది ఏవి గిట్టిపోని విలువగల వస్తువు దాన మొనరించినను గొప్ప ఫలితము నొందెదరు

ద్వాపర యుగాంతమున మహాభారత యుద్ధం జరిగింది కౌరవ పక్షమునయున్న భీష్ముడు పడిపోయిన తరువాత దుర్యోధనుడు ద్రోణాచార్యుల వారిని సర్వ సైన్యాధిపతిని చేశాడు కురు సేనల అగ్రనాయకత్వం వహించిన ద్రోణుడు సం తోషించి సమరంలో పాండవులమీద విజృంభించాడు ఆయనధాటికెవరూనిలువ లేకపోయారు అప్పుడు శ్రీకృష్ణుడు మొదలైనవారు గుమిగూడి ద్రోణాచార్యుల వారిని చంపే యుపాయమాలోచించారు ఆచార్యులు తన కుమారుడైన అశ్వ త్థామ మరణవార్త వింటే గానింక జీవించి యుండడనని యొకప్పుడు శపథం చేసి నమాట వారికిపుడు జ్ఞప్తికి వచ్చింది దానికి తగినట్లె అశ్వత్థామ యిపుడు తండ్రి పంచెమిచి తేజంతో యాపత్ప్రదేశంలో యుద్ధం చేయుచున్నందున నీ కుమారుడు చనిపోయాడని చెప్పి ద్రోణాచార్యులవారిని మోసగింపవచ్చును ఐతే తన కుమా రుడు మరణించాడని మనం చెప్పితే గురువుగారు నమ్మగలరనే దొరక నిద్దుసము న్న యేర్పాటైంది

ధర్మరాజు అబద్ధ మాడడనే ప్రతీతి యున్నది కనుక ఆయన నోట వింటే గురుండు తప్పక నమ్మడమే కాకుండ యుద్ధము విరమించి ప్రాయోపవేశ

మున చనిపోవటం నిజం అంటూ పలికిన అశ్వత్థామ చనిపోయాడని అని రాముతుంద
మున స్నానము చేయుంచుమని చెప్పగ శ్రీకృష్ణుడి బంధు సమేతంగా
పాండవులు సేతు రామేశ్వరమునకు పోయి రామలింగేశ్వరుని దర్శించి సేతువు చేరి
వచ్చినంతనే మరల గగనవాణి "పాండవాగ్రజా! నీవు పవిత్రమైన రామ లింగేశ్వరుని
మున గతివి కావున నీ పాపములు తొలగించినవి బ్రతుకు ధన్యము చేసుకొనుము" అనియు
పల్కింది. అంత ధర్మరాజు సంతోషముగా వాస్తవాలను తెలిసికొని తిరిగివచ్చి
సామ్రాజ్య పట్టాభిషేకము చేసికొని ప్రజలను పరిపాలించుచు సుఖంగా ప్రాణాలను
గడిపించారు

రామలింగేశ్వరుని చెంత స్నానము చేసిన సర్వ పాపములు
నశించిన వారికి తొలగని పాపములు గాని జన్మలు గాని లేవని యున్నదని
వాల్మీకి మొదలైన ఋషులు వివరించియున్నారు నారదాది ఋషులు రామలింగ
ప్రభావమును గాన మొనరించారు

లక్షణకుంభ ప్రవేశము

నాయనలారా! లక్ష్మణ కుంభము మహా ప్రభావము గలది దీని గురించిన
ఇతిహాసమొకటి వినవలయును భారత యుద్ధంలో శ్రీకృష్ణుడు పాండవుల
పక్షమున ఉన్నారని ప్రజలు చెప్పుకొనుచున్నారు శ్రీకృష్ణుని యున్న అబద్ధమాడరు
ధర్మరాజు కుంభమాడు పాపము లేదు కాని అమ్మని మందలించుట ధర్మరాజుకు
వచ్చింది కాని ఆయన నేనబద్ధమాడనని పట్టుబట్టి చెప్పినాడు అప్పుడు ఆ
కృష్ణుడు ఒక్క యుక్తిచేసి-అశ్వత్థామ అనే ఏనుగు చనిపోయింది గనుక

లు 'అశ్వత్థామ హతః కుంజరః' అంటే చాలన్నాడు ధర్మరాజు [illegible]
ద్రోణాచార్యులవారు వినబడేలాగా "అశ్వత్థామ హతః" అనీ [illegible]
"కుంజరః" అని "నా సత్యవ్రతం నేను నిలుపుకున్నానుగదా" అని [illegible]
అదిగాక "కుంజరః" అన్నప్పుడు శంఖనాదాలు వాద్యాలు మ్రోగించా [illegible]
ఎలాగైతేనేం ద్రోణుడు తన కొడుకు నిజంగానే చనిపోయాడనుకుని [illegible]
ించాడు తరువాత పాండవులకే విజయం లభించింది

తరువాత ధర్మరాజు పట్టాభిషేకం చేసికొనడానికి అన్ని [illegible]
పూర్తయ్యాయి ఆయన సింహాసనంమీద యెక్కబోవు సమయంలో [illegible]
యుధిష్ఠిరా! నీవు అశ్వత్థామ బ్రతికియుండగ చనిపోయాడని [illegible]
మాట విన్నందున పుత్రశోకంతో ద్రోణాచార్యులు చనిపోయారు [illegible]
కావున నీవు [illegible] గురుద్రోహివి [illegible] ద్రోహివి [illegible]
పాపాత్ముని కీ పవిత్రమైనటువంటి హస్తినాపుర సింహాసనం [illegible]
లాగ పలికింది, ఆ మాటలు విని ధర్మనందనుడు [illegible]
వామ్యాది మునులు [illegible] మాటలు [illegible]

నారదాది మునులంతా మోదించి శ్రీకృష్ణునితో 'వాసుదేవా' [illegible]
రామేశ్వరము నందు రామకుండ మున్నది తత! అందు మునిగిన [illegible]
హత్యాది దోషములు హరించును కావున మునుపు యుధిష్ఠిరునిచే [illegible]
మతము కానటువంటి యుద్ధసమయంలో తాను తీర్థయాత్రలు [illegible]
కున్నాడు

ద్వారకా నగరమునుండి బయలుదేరిన బలరామ [illegible]
తీర్థమున పితృదేవతలకు తర్పణలు వొదిలి తరువాత [illegible] క్షేత్రా [illegible]
చుచు కొలదిదినములో నైమిశారణ్యంబునే మునులంపటు [illegible]

పోయాడు బలరాముని చూచినంతనే మునులంతటను లేచి నమస్కరించుచు ప్రతి నమస్కారముల నందుకొనుచు కుశల ప్రశ్నల జేయుచున్నను సూతమహర్షి నిర్లక్ష్యమున కూర్చొని యున్నందున బలరాము డాగ్రహించి దర్భతో వానితలపై కొట్టాడు వెంటనే సూతముని తలపగిలి చనిపోయాడు

మునులంతట "యాదవరాజా! నీవాదిశేషావతార మూర్తివని భజింపుచు కొనియాడుచున్నము ఐనను నిరంతరము పరమేశ్వరుని లీలలనే ప్రవచించుచు మహా పుణ్యశాలియైయున్న సూతుని చంపుట మంచిదికాదు. నీకు ముని హత్యాపాతకంబు ప్రాప్తించుటకు సందియంబులేదు. కావున నీవు నీ సంకల్పబల మాయా ప్రభావంబున వీనిని బ్రతికించి మునిహత్యాపాతకంగాని-అపకీర్తిగాని పొందకుండు"మని పలుక నా ద్వారకానాధుండు సంతసించి సూతుని తిరిగి బ్రతికించాడు పునర్జీవితుం డయిన సూతుండును—మిగిలిన మునులు బలరాముని గౌరవించారు

అదియునుగాక పల్వలుండను రాక్షసుడు బలవంతుడై యీ మునులు ఆచరించుచున్న యజ్ఞముల నన్నింటిని భంగ మొనరించుచుండెననియు, మునులను హింసించుచుండెననియు ముని పత్నులను చెరబట్టుచుండెననియు వారల వలన నాలకించిన బలరాము డాగ్రహించి యీ దానవుని సంహరించాడు అనుమీదట మునుల నుండి దీవెనలు పొందిన రోహిణీ కుమారుడు తీర్థయాత్రలు గావించుకొని తిరిగి నిజపురంబున కేగుచుండ గగనవాణి బిగ్గరగా "వాసుదేవా! సూతుని బ్రతికించినంత మాత్రమున నీ దోషం సంపూర్ణముగ హరించలేదు పాపంబుల కొన్నింటిని మిగిలించు కొని యింటికిపోవుట మంచిదిగా"దని పలికింది

బలరాము డంతట తిరిగి నైమిశారణ్యమున కుంబోయి తానాలకించిన పల్కుల నా మునులకు వినిపించి "నేను పరిపూర్ణముగ పాతకంబుల బాయుటకేమి

చేయువలయు 'ననగ సూత్రమునీంద్రాదులు "బలరామా! నీవు గంధమాధన పర్వతము నందున్న లక్ష్మణ కుండమున స్నాన మొనరించినచో నీ సంకల్పము నెరవేరగల"దని చెప్పారు వారి మాటల ప్రకారంబున కృష్ణాగ్రజుండు సేతు రామేశ్వరమునకు బోయి గంధమాధన పర్వతము నెక్కి లక్ష్మణ కుండమున స్నానం బొనరించి సంపూర్ణముగ పాపరహితుడై ద్వారకకుబోయి సుఖసౌఖ్యము లనుభవించాడు

హనుమత్కుండ ప్రభావము

నాయనలారా! శ్రీరాముడు లంకనుండి తిరిగి యయోధ్యకు బోవ సేతువు దాటినంతనే కంటిచూపు కనబడకపోయింది కారణము లేని కారణంగా దృష్టి హరించిపోవుట కేమి కారణంబని యడుగగా నలనీలాదాచార్యులు 'రాఘవా! బ్రాహ్మణుండైన రావణుని వారి వంశము నంత మొందించితివి బ్రహ్మహత్యా పాతకంబున నీ చూపు నష్టమైనది దీనికి చింతింప పనిలేదు ఇచట గంధ మాదన పర్వతంబు మీద శివప్రతిష్ఠ చేయుము కోల్పోయిన నేత్రదృష్టిని మరల యథావిధిగ పొందగల"వని కర్తవ్యం నుపదేశించారు

నలనీలాదులు పలికినది రామునకు నమ్మకమున్నది రాఘవ మొదలింపవలె వెంటనే శివప్రతిష్ఠ జేయ నిశ్చయించుకొని జ్యేష్ఠ శుద్ధ దశమి బుధవారం హస్తా నక్షత్రంబున ప్రతిష్ఠ చేయుటకు శుభలగ్నము నిశ్చయించిన తరువాత హనుమంతుని పిలిచి "వత్సా! మనకిప్పుడు శివలింగము కావలయునుగదా! నీవిదే కైలాసంబునకు బోయి పార్వతీ పరమేశ్వరుల నడిగి శ్రేష్ఠమైన లింగమునుగొని తెమ్మ"ని నియోగించినందున అంజనీ తనయుండు వాయువేగంబున కైలాసంబునకుపోయి గౌరీశు

ఫల వీయుదంతమంతయు సంగ్రహించి వారి యిసుక లింగమును గైకొని తిరిగి రా క యనంబునప్పటికి కొంతకాలమైనది

గంధమాదన పర్వతంమీద రాముడు మొదలయిన వారాంజనేయుని రాక యెదురు చూచుచున్నారు కాని హనుమంతుని జాడలేదు నిర్ణయించిన లగ్నం మించిపోవుచున్నది ఏమిచేయుటకు తోచక రాముడు మదనపడుచుండగ సీత యిసుకతో నొక లింగమును చేసియిచ్చింది గత్యంతరములేక దాశరథి సీతచేసి యిచ్చిన సైకతలింగమునే నిర్ణీత స్థానమునందు శుభముహూర్తము మించకుండగ వేదమంత్రములతో ప్రతిష్ఠ చేశాడు ప్రతిష్ఠానంతరం జరుపవలసిన క్రియలు పూజలు క్రమము ననుసరించి జరుగుచున్నవి

అంతలో కైలాసంనుండి శివుడిచ్చిన లింగముతోడ హనుమంతుడు తిరిగి వచ్చాడు అప్పటికె ప్రతిష్ఠ జరిగినందున హనుమంతుడు చాలబాధపడ్డాడు పొంగి పొంగి వచ్చే దుఃఖాన్ని నిలుపుకోలేకపోయాడు నేనింత కష్టపడినందుకు ప్రయోజన మేమిటి! ఇప్పుడీ లింగమును తెచ్చి యేమిచేయవలయునని వాపోయాడు కొంత వరకు రాముని నిష్ఠూరం లాడాడుకూడా నిజానికి రాముడు గానీ, లక్ష్మణుడుగాని, సీతగాని, విభీషణుడుగాని, నలనీలులుగాని, సుగ్రీవాంగదజాంబవంత సుషేణాదులు గాని మాటాడలేకపోయారు.

శ్రీరాముడే ఆంజనేయుని కౌగిలించుకుని "వత్సా! హనుమా! నీవు నాకాత్మీయుండవు నా తమ్ములలో నొకడవని నేనింతకుముందే చెప్పియుం టిని నాయీ నేటి విజయానికి నీవు కారకుండ వనుటయు సత్యము . నీ యందు నాకేనాడును భేదాభిప్రాయముండదు కాని నీవు కైలాసమునుండి లగ్నకాలము నకు రాలేకపోతివి ముహూర్తము మించరాని దయినది కావున నీవిప్పు డింకొక పనిచేయుము. నేను ప్రతిష్ఠించిన ఈ రామలింగేశ్వర లింగమునకు సమీపముందే నీవీ లింగమును ప్రతిష్ఠచేయుము నీచే ప్రతిష్ఠ చేయబడిన ఈ లింగము హనుమ

లింగమని ప్రఖ్యాతి నొందగలదు అదియునుగాక నేను స్థాపించినది యిసుక లింగమేకాని నీవు స్థాపించినది సాక్షాత్పరమేశ్వరు డిచ్చిన లింగముగదా! ఇంక నీకీ విచారమెందుల"కని సమాధానం చెప్పాడు

రామ సందేశము కాదనక ఆంజనేయుండు రామలింగేశ్వర లింగమునకు ఉత్తర భాగంబున తాను తీసుకొని వచ్చిన శివలింగమును ప్రతిష్ఠించి పూజించాడు ఇప్పటికిని గంధమాధన పర్వతంబుమీద నాయా లింగములను గాంచి సేవించి ప్వతొష్ఠలము దానవతాళములున్నవి ప్రతిష్ఠకుము దాంజనేయుడు శోకించుచు ఘామమెమఒకటి దొరలినచోట నొక గుంట పడింది అంతట గంగాజల మాగర్తము నిండినది దానికి హనుమత్కుండమని పేరు కలిగింది ఆ కుండమున స్నానము చేసినవారికి ఎంత మహాపాపములు దొలగుట యందెట్టిపంటి సందేహం లేదు మరియు వారికి భూతప్రేత పిశాచభయములుండవు దారిద్ర్యము సంభవింపము

యాత్రా పరిసమాప్తము


నాయనలారా! ఇక్కడ కాశీరామేశ్వర యాత్రకు సంబంధించిన సకల తీర్థములు, సకల క్షేత్రములు, సకల దేవతామూర్తుల వర్ణింపవలయునన్నను ఆయా యితిహాసంబుల వివరింపవలసియున్నను బ్రహ్మకులకైనను సాధ్యంగాని పనియని నేనింతటిముందే చెప్పియుంటిని ఇంకను మనం చూడవగినవనియు - విడువదగినవియు - సేవింపదగినవియు ననేకములు మిగిలియున్నవి

ఈ సేతురామేశ్వరమందును చేతాళ వరదతీర్థం, మంగళతీర్థం, అమృతవాసి తీర్థం, బ్రహ్మకుండము, అగస్త్య తీర్థం, జటాతీర్థం, లక్ష్మణతీర్థం, శివ తీర్థం, శంఖతీర్థం, కోటితీర్థం, ధనుష్కోటి తీర్థంలు మొదలయిన ఎన్నియోకలవు అవిగాక రామసైన్యమున నున్న వారందరి పేరున ననుసరించిన నలతీర్థం, నీలతీర్థం, సుగ్రీవతీర్థం, గవాక్ష తీర్థం, గజతీర్థం, శరభతీర్థములు మొదలయినవి చాల పెక్కులున్నవి

మనమిప్పటికి చూచిన ఈ క్షేత్రములు చాలును ఈ సేతురామేశ్వరంబున ముఖ్యముగ చేయదగిన పనులను మాత్రము పూర్తిచేసుకొని తిరిగి కాశీకి పోవుదము రం"డని శిష్యజన సమేతంబుగ తిరిగి ప్రయాణమై పుణ్యతీర్థములలో స్నానములు చేసి మోములందు బొట్లుధరించి గంధమాదన పర్వతమునందు రామేశ్వర లింగము హనుమల్లింగము మొదలైన దివ్యలింగమూర్తుల నారాధించి యథా శక్తినంబున్న బ్రాహ్మణులకు యాచకులకు దానంబు లొసంగించిన యనంతరమున నాటికి వారందరును విశ్రాంతి తీసుకున్నారు

ఇవ్విధంబున కాశీరామేశ్వర యాత్ర ముగించుకొనిన సదానందయోగి మరుదినంబున శిష్యజనంబుల వెంటనుంచుకొని వెనుకకు మరలి ప్రయాణము సేయుచు మునుపు నివసించిన చోటులలో గాక క్రొత్త దృశ్యంబుల చూచుచూ అందందుగల మహామునుల సందర్శించుచు కాశీపురంబునకు చేరి అన్నపూర్ణా విశ్వనాథ స్వాములకు నమస్కరించి తరువాత నిజాశ్రమంబు చేరుకున్నారు

కథ కంచికి—మన మింటికి





Little Master's
English
Grammar